

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం | 22 నవంబర్ 2023 | www.navatelangana.com

ఫిరాయింపుదారులు, ఊసరవెల్లిలను తరిమికొట్టండి

- ఎర్ర జెండాను అసెంబ్లీకి పంపించండి
- భాస్కర్‌తోనే మధిర సమగ్రాభివృద్ధి
- సీఐటీయు జాతీయ కోశాధికారి సాయిబాబు



12లో...

దళిత, గిరిజన బిడ్డలు చదువుకుంటే ఎంతమందినైనా చదివిస్తా...

- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి
- రాత్రి వేళ సుబ్లేడ్‌లో ప్రచారం



12లో...



కాంగ్రెస్ వచ్చేది లేదు.. చచ్చేది లేదు..!!

- వస్తే డజన్‌మంది సీఎంలు.. భట్టిపోయి ముఖ్యమంత్రితడా..?
- రాయేదో...రత్నమేదో తెలుసుకుని ఓటేయాలి..
- అసెంబ్లీ గేటు తాకనిచ్చేది మీరా..? ఆయనా?
- బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే రైతుబంధైనా..దళితబంధైనా..!
- మధిర, వైరా నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ మధిర/ వైరా

కాంగ్రెస్ వచ్చేది లేదు...చచ్చేది లేదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో డజన్ మంది ముఖ్యమంత్రులున్నారు..వాళ్లు గెలిచేది లేదన్నారు. మళ్లీ ఆ పార్టీకి అదే 20 సీట్లలోపే వస్తాయన్నారు. రాయేదో...రత్నమేదో తెలుసుకొని ఓటేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థులను

మిగతా 3లో...



అభివృద్ధి జరగాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్
- నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి వీరభద్రం మాత్రమే
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- రైతు సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేసేది సీపీఐ(ఎం)నే..
- పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బొంతు రాంబాబు
- సమస్యలు తీరాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించండి
- పార్టీ అభ్యర్థి భూక్య వీరభద్రం

నవతెలంగాణ-జూలూరుపాడు

వైరా నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ కోరారు. మండలంలో మంగళవారం పార్టీ అభ్యర్థి భూక్య వీరభద్రం విస్తృత ప్రచారం చేపట్టారు. మండల కార్యదర్శి యాస నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రచారంలో వెంకట్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన తరువాత సమస్యలు మరింత తీవ్రమైనాయన్నారు.

మిగతా 11లో...





రాష్ట్ర అభివృద్ధి సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యం

- గెలిచాక పార్టీలు మారనని అభ్యర్థులు చెప్పగలరా?
- సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపు కాంక్షిస్తూ రోడ్ షో

10లో...

పోరాడే గొంతుకను అసెంబ్లీకి పంపించండి

నవతెలంగాణ-చంద్రుగొండ

సీపీఐ(ఎం) అభ్యర్థి కామ్రేడ్ పిట్టల అర్జున్ రావు గెలుపుకై ఓట్లు అభ్యర్థిస్తూ సీతయ్య గూడెం, అయ్యన్నపాలెం చంద్రుగొండ గ్రామాల్లో విస్తృతంగా అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ గ్రామాల్లో పూలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం సీతయ్య గూడెంలో జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య మాట్లాడుతూ మండలంలో పోడుభూములు పట్టాల కోసం పోరాడింది సీపీఐ(ఎం) అన్నారు. ప్రజా సమస్యలపై కొట్లాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని అసెంబ్లీక పంపించాలని కోరారు. ఉపాధి హామీ పథకం కూలీలకు రోజు కూలీ, నెలసరి వేతన కార్మికులకు కనీస రోజు వేతనం కల్పించాలని, స్థానికంగా పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది సీపీఐ(ఎం) అన్నారు. మండలంలోని సీతయ్య గూడెం ప్రాజెక్టు అలుగు బడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడన్నారు. రైతుల సమస్యలు తీర్చాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటం చేశామన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు అటవీ హక్కుల చట్టం తీసుకురావడంలో పార్టీ పోరాట ఫలితమే అన్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాలకు తలొగ్గొద్దు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి ఐలూరు రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వేణు రాయి రాజా మోహన్ రావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, గాలి రామారావు, కాక సీత, హనుమంతరావు, పాల్గొన్నారు.



రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం

- ఈ ధర్మయుద్ధంలో కాంగ్రెస్‌దే విజయం
- సమన్వయంతో పనిచేయండి.. విజయం మనదే
- పినపాక నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో తుమ్మల, పొంగులేటి

10లో...



ఓటు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని కవిరాజ్ నగర్‌లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి. గౌతమ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వృద్దులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లాలో 965 మంది వయోజనులు, 669 మంది దివ్యాంగులు, మొత్తం 1634 మంది ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరి కోసం ప్రత్యేక ఎన్నికల బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఇంటి నుంచి



ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్‌లు సైతం బృందాలతో ఇంటి వద్దకు వెళ్ళవచ్చని తెలిపారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఓటు ఎవరికి వేస్తున్నామనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని, పోలింగ్ నిర్వహణకు వచ్చిన అధికారులకు, మన కుటుంబ సభ్యులకు కూడా చెప్పాల్సిన అవసరం లేదని, మనకు నచ్చిన వారికి మనం ఓటు వేసుకోవచ్చని, ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరుకు సూచించారు. పోలింగ్ సమయంలో ఓటర్‌కు గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారులతో బందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామన్నారు.

తమ్మినేని ప్రచారాన్ని విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి



సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారం బుధవారం మండలంలోని మండలంలోని కొత్తూరు, ఎర్రగడ్డ తండా, దుబ్బతండా, నరసింహులగూడెం, తురక గూడెం, కోక్య తండా, లోక్యతండ, గంగాబండా తండా, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు, ఈ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటన పిలుపునిచ్చారు.



నాన్నను ఆశీర్వదించండి

తండ్రి కోసం తనయుడు ప్రచారం

నవతెలంగాణ-వేంసూరు

కందుకూరులో గడపగడపకు వెళ్లి నాన్నను ఆశీర్వదించండి అంటూ బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య తన యుడు భార్గవ్ తేజా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి నాన్నకు విడదీయలేని సంబంధం ఉందని, కుటుంబం కన్నా నియోజకవర్గ ప్రజలపైనే మమకారమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి మరల అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తారన్నారు ప్రచారంలో ఉపసర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి గొర్ల ప్రభాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాయల సత్యం రవీందర్‌రెడ్డి, నాగరాజు రావూరి శ్రీను తదితరులు ఉన్నారు.

కేసీఆర్ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కొణిజర్ల

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వైరాలో జరిగిన వైరా నియోజకవర్గ సభకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వై. చిరంజీవి, ఏలూరి శ్రీనివాస్‌రావుల పిలుపు మేరకు 27 గ్రామపంచాయతీల నుంచి బీఆర్ఎస్ గ్రామశాఖల అధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సభకు హజరైయ్యారు.

ప్రజా సంపదను దోపిడీ చేసిన కేసీఆర్

ఎన్నికల ప్రచారంలో మల్లు నందిని

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు కేసీఆర్‌కి ప్రజలు అధికారమిస్తే ప్రజా సంపదను దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని విమర్శించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం, భీమవరం, అయ్యవారిగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నరసింహారావు, సేలం ప్రతాపరెడ్డి, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణ రావు, శీలం శ్రీనివాసరెడ్డి, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారి పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. వారు చేసిన అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్లి తుమ్మల నాగేశ్వర గెలుపుకే కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ ముక్తార్ షేక్, ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్స్ అధ్యక్షులు బద్దుల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అయితగాని అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఏటుకూరి శ్రీనివాసరావు, జాయింట్ కార్యదర్శి గఫర్ పాషా, కార్యవర్గ సభ్యులు కలీం షేక్, మాజీ అధ్యక్షులు గోరేమియా షేక్, మాజీ జాయింట్ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భూక్యా వీరభద్రం విజయానికై విస్తృత ప్రచాచం

నవతెలంగాణ-వైరాటౌన్



సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్ర విజయాన్ని కాంక్షిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్యనగర్‌లో విస్తృత ంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భూక్యా వీరభద్రం ఎన్నికల కరపత్రాన్ని ఈవీఎం బ్యాలెట్ నమూనా పత్రాన్ని పంపిణీ చేస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చట్టసభలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేకపోవడం వలన పేదల సమస్యలపైన చర్చించే అవకాశం లేకుండా పోతుందని, కష్టజీవుల కోసం పోరాడుతున్న భూక్యా వీరభద్రాన్ని గెలిపించడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజలు ఆలోచించి సిపిఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, కురుగుంట్ల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహన్ రావు, దేవబత్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి

- బీఆర్ఎస్, బీజేపీ ఓటమే లక్ష్యం
- ఖమ్మం నియోజక వర్గ సమావేశంలో పోటు ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం



ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి ఓటమే లక్ష్యమని తదనుగుణంగా పని చేయాలన్నారు. మంగళవారం సిపిఐ ఖమ్మం నియోజక వర్గ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎస్కె జానిమియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని బిఆర్ఎస్‌ను ఓడించకపోతే నిరుద్యోగం, అవినీతి మరింత ప్రభలుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి మతాల పేరిట, కులాల పేరిట విభజన తీసుకువచ్చి లబ్ది పొందాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులలో సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా బరిలోకి దిగాయన్నారు. రెండు పార్టీల కార్యకర్తలు ఐక్యతతో పనిచేసినప్పుడే పదికి పది స్థానాల్లో విజయం సిద్ధిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, యానాలి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకొని,ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని ఖమ్మం,పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి అన్నారు.ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఖమ్మం,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మంగళవారం శిక్షణ నిర్వహించారు.శిక్షణను పరిశీలించి తుషార్ కాంత మహంతి మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా,జాగ్రత్తగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.అనంతరం ఖమ్మంలోని తుమ్మలగడ్డలో చేపడుతున్న హెూమ్ ఓటింగ్ ను పరిశీలించారు. ఓటరు గోప్యత పాటించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం,పాలేరు ఆర్ఓ ఆదర్శ్ సురభి,రాజేశ్వరీ,జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు శ్రీరామ్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వాహనం తనిఖీ

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి మండలం మేడి శెట్టివారిపాలెం క్రాస్ రోడ్డు చెక్‌పోస్ట్ వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య వ్యక్తిగత వాహనాన్ని సత్తుపల్లి పోలీసులు తనిఖీ చేశారు. సండ్ర సమక్షంలోనే ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది, కేంద్ర బలగాలు వాహన డిక్కీని తెరిచి చూశారు. డిక్కీలో మంచినీళ్ల బాటిళ్లు, ఎన్నికల కరపత్రాలు తప్ప వాహనంలో ఇతరత్రా ఏమీ కనపడలేదు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం

ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఉద్యోగి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక పార్టీకి బ్యాలెట్ ఓటుతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ మండల కమిటీ అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్‌కుమార్, కొర్లగూడ సొసైటీ అధ్యక్షులు కీసర వెంకటేశ్వరరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోబొలు లక్ష్మణరావు, పెడకంటి రామకృష్ణ, పుసులూరు శ్రీనివాసరావు, జమలయ్య, సరాబ్ వెంకటేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల గెలుపుకై యూత్ కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం



యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల వద్ద తుమ్మల నాగేశ్వం రావుని గెలిపించాలని మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఓట్లు వచ్చిన విద్యార్థులకు కాంగ్రెస్ అధికారులకు వచ్చిన వెంటనే లబ్ధి చేకూరి పథకాలను వివరించారు. మహిళలకు ఫ్రీ స్కూటీ విద్యార్థి చదువుకై ఏటీఎం తరహాలో విద్యదీవేన కార్డు, ఫీజు రియంబర్స్మెంట్, రెండు లక్షల ఉద్యోగాలు తదితర పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అద్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, ఖమ్మం నగర అధ్యక్షుడు యశ్వంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకాష్, 1 టౌన్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వచ్చేది లేదు.. చచ్చేది లేదు..!!



(మొదటిపేజీ తరువాయి)

గెలిపిస్తేనే దళితబంధైనా... రైతుబంధైనా..అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడవేస్తామని, దానికి బదులు తెచ్చేది 'భూమాత'నా...భూమేతనా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థులు లింగాల కమల్‌రాజ్, బాణోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ మధిర, వైరా నియోజకవర్గ కేంద్రాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ మాట్లాడారు. ఎన్నికల పర్యటనలో భాగంగా మధిరకు 70వ మీటింగ్‌కు వచ్చానన్నారు. తాను వెళ్లాల్సినవి ఇంకా 30 ఉన్నాయన్నారు... తాను ఎట్టెట్ట పోతనో అట్టట్ట కాంగ్రెస్ ఊడ్చుకుపోతుందన్నారు. పాతమెజార్టీకన్నా ఇంకా రెండు సీట్లు పెంచుకుని బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందనడంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి భట్టి విక్రమార్కతో వచ్చేదేంది.. పోయేదేందని ప్రశ్నించారు. భట్టి గెలుస్తేగా ముఖ్యమంత్రయ్యేదన్నారు. ఈసారి నేను మధిరతో పంచాయతే పెట్టుకుంటానన్నారు. ముఖ్యంగా దళితులు ఒక్క ఓటు కూడా భట్టివిక్రమార్కకు వేయొద్దన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్‌లో దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నదే తప్ప దళితబంధులాంటి ఒక్క ఆలోచన కూడా చేయలేదన్నారు. కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తారంటా..! ఇదివరకే అమ్మను చూడు బమ్మను చూడని మస్తుగా ఓట్లు గుద్దితే...ఇందిరమ్మ రాజ్యంలో ఏమి జరిగిందని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ పెట్టి తీసుకుపోయి జైళ్ల పడవేశారన్నారు. మార్పు అంటా..! మార్పు అంటే ఇక్కడ భట్టి విక్రమార్కను కూడా మార్చాలి కదా..! అన్నారు. మధిర నియోజకవర్గం మొత్తం ఒక్కటేసారి దళితబంధు పెడతామన్నారు.

అభ్యర్థుల గుణగణాలు..పార్టీల దృక్పథం ఆధారంగా ఓట్లేయాలి...

మనదేశంలో ఎన్నికలొస్తే అభాండాలు...అబద్ధాల సంస్కృతి ఉందన్నారు. అమెరికా లాంటి దేశాల్లో ఇలాంటి ప్రచారాలే ఉండవన్నారు. టీవీల్లో చూసి మంచేదో చెడేదో నిర్ణయించుకొని ఓట్లేస్తారన్నారు. రాయేదో రత్నమేదో తెలుసుకుని ఓటేయాలన్నారు. పార్టీల దృక్పథం, అభ్యర్థుల గుణగణాలు చూసి ఓట్లేయాలని కోరారు. చెప్పుడు మాటలో...తప్పుడు మాటలో విని ఓటు వేస్తే దెబ్బతింటామన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమన్నారు. 1956కు పూర్వం మనది మనకే ఉన్న తెలంగాణను రాష్ట్రాల పునర్విభజనకు వేసిన ఫజల్‌అలీ కమిషన్ వ్యతిరేకించినా...ఆంధ్రాలో కలిపారన్నారు. 1969లో ఉద్యమం వస్తే 400 మందిని పిట్టల్లా కాల్చారన్నారు. మళ్లీ మొన్న ఉద్యమం పెట్టి కేసీఆర్ శవయాత్రనా...తెలంగాణ జైత్రయాత్రానా..??' అని మొండిగా పోతే దేశవ్యాప్తంగా తెలంగాణకు మద్దతుగా 33 పార్టీలు లేఖలు ఇచ్చాయన్నారు. ఇగ తప్పదని రాష్ట్రం ఇచ్చారు తప్ప...మనమీద ప్రేమతో కాదన్నారు.

కాంగ్రెస్ చరిత్ర అంతా మోసాలే..

కాంగ్రెసుదంతా మోసాల చరిత్రేనని కేసీఆర్ వ్యాఖ్యానించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పేదలు, దళితులు బతుకులు ఎట్లా ఉండే... రైతాంగ సమస్యలు ఎలా ఉన్నాయో.. ఆలోచన చేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బోడేపూడి వెంకటేశ్వరరావు మధిర శాసనసభ్యుడిగా ఉండేవారని, ఆయన ఎప్పుడూ వరి కంకులు తెచ్చి శాసనసభలో చూపించేవారన్నారు. ఎన్నెస్పీ నీరు అందడం లేదు...ఆయకట్టు ఎండిపోతుందని చూపించేవారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ వస్తాలేదని అసెంబ్లీకి కంకులు, కిరోసిన్ బుడ్లు పట్టుకు వచ్చే దుస్థితి ఉండేదన్నారు. గత పదేళ్లలో ఎక్కడా ఒక ఎకరం పొలం ఎండలేదన్నారు. ఆర్థిక నిపుణులతో లోతుగా చర్చించి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు తలసరి ఆదాయంలో దేశంలో మన ర్యాంకు 18, 20వ ర్యాంకు ఉండేదన్నారు. ఇప్పుడు మన ర్యాంకు నంబర్ వన్ అని గర్వంగా చెబుతున్నానన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ వచ్చిన నాడు 1100 యూనిట్లు ఉంటే ఇప్పుడు రెట్టింపయ్యామన్నారు. ఇవేదో ఆషామాషీగా సాధించిన విజయాలన్నారు. పోయిన రెండుసార్లు మీరు గెలిపించకపోయినా తాను మధిర మీద అలగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఇంచైనా కేసీఆర్‌దేనని వ్యాఖ్యానించారు.

దళితబంధులో పక్షపాతం చూపలేదు...

దళితబంధులో పక్షపాతం వహించకుండా కాంగ్రెస్ శాసనసభ్యుడున్న నియోజకవర్గంలోని చింతకానికి కేటాయించామన్నారు. ఊహకందని రీతిలో దళితులను అభివృద్ధి చేస్తూ ఉంటే దళితబిడ్డలు మళ్లీ ఎందుకు కాంగ్రెస్‌కు ఓటు గుద్దాలని ప్రశ్నించారు. పట్టి లేని భట్టివిక్రమార్కను ఓడిస్తే పోయేందేంటని ప్రశ్నించారు. నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వచ్చే ఆయన అవసరమా? అన్నారు. కొంతమంది ఇక్కడున్న అహంకారులు... వాళ్ల డబ్బుల కట్టలు కూడా హైదరాబాద్‌లో దొరుకుతున్నాయి... అసెంబ్లీ గేట్లు తాకనీయపోవడానికి ఆయనెవరని ప్రశ్నించారు. అందుకే నోట్ల కట్టల ఆసాములకు ఓట్లతో గుద్ది గుద్ది బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభల్లో బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీలు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌లు కూరాకుల నాగభూషణం, రాయల శేషగిరిరావు, మధిర మున్సిపల్ చైర్మన్ లత, వైస్ చైర్మన్ విద్యాలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ



నవతెలంగాణ-మధిర

మధిర మండల ఎంపీపీ లలిత వెంకన్న దంపతులు కాంగ్రెస్ తీర్థాన్ని పంచుకున్నారు. ముదిగొండ మండలం పెద్ద మండవ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చి భట్టి విక్రమార్క సమక్షంలో ఎంపీపీ దంపతులు కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్‌లో చేరారు. నూతనంగా జాయిన్ అయినా లలిత ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అన్నమాట రాష్ట్రంలో వచ్చేనెల 3న నిజం కాబోతుందన్నారు. భట్టి విక్రమార్క గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S NO. 74/2023

Between:
Bhukya Hussain ...Plaintiff
And
A Venkateswarlu ...Defendant

To,
DEFENDANT A Venkateswarlu, s/o. Krishna Murthy, Age:38years, Occ; Artician,Grande–II, KTPS, Paloncha, R/o. B Campus, Op. KTPS, Hospital, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District

WHEREAS the Plaintiff has filed the above suit against you for recovery of money basing on the pro-note and the said suit is posted on **06.12.2023**.

Hence, you are hereby informed to appear before this court on **06.12.2023** at **10.30** A. M. either by yourself or through your counsel. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT//
KANAKAM CHINNI KRISHNA
Kothagudem Advocate,
Date: 21.11.2023 Kothagudem
Cell :90002 37814

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S.NO.1330 OF 2023

BETWEEN:
Thalari Sugunamma .....Plaintiff/s
AND
Thalari Sujatha & others ..Defendant/s

To ,
Whom so ever it may concern.

Whereas the above named plaintiff filed the above suit praying the Hon'ble court to declare Thalari Sugunamma , Thalari Sujatha & Thalari Kawsik as the sole legal heirs of the deceased Thalari Babu who died on 30.06.2023.

If anyone having objections, the objectors may approach this Hon'ble court on **06.12.2023 at 10.30 AM** sharp in person or though a pleader duly instructed able to answer all material questions relating to the above proceedings.

//By order of the court//
PATIBANDLA SANJAY KUMAR
Advocate, Khammam, TG State
Cell :9848144038

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: AT SATTUPALLI
O.S. NO. 290 OF 2016

BETWEEN:-
Andhra Bank(UBI), Madhira Branch, Rep. by its Branch Manager. ... Plaintiff
AND
Vasireddy Subash and others ... Defendants

NOTICE

To
Vasireddy Subash S/o. Prakash R/o Venkatapuram Vill Madhira Mandal, Khammam Dist

The plaintiff herein had filed the above suit against you before this Hon'ble court for recovery of money, the above case is posted to **23-11-2023** for your appearance. for suit notice along with Interlocutory applications, That you are hereby require to be attend either in person or through an advocate on **23-11-2023 at 10.30A.M** before this Hon'ble court. Otherwise the matter will be heard and decided ex-parte/ as per procedure.

(By order of the Hon'ble court)
K.PANDU RANGA RAO
Advocate, Khammam

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S. NO. 2 OF 2022

Between :
Pasupuleti Vijaya Laxmi ....Plaintiff
AND
Marelli K.Benhan Kumar @ 2 others ....Defendants

NOTICE

To,
1) Marelli K Benhan kumar, S/o. Sudarsha, Occ : SCCI Employee,
2) Marelli Nirmala, W/o. Benhan Kumar, Occ : Housewife,
3) Marelli Kiran Kumar, S/o. K. Benhan kumar, Occ : Pvt. Employee

All are R/o. Qr No. DC-13, Burma Camp, Kothagudem, Bhadradri Kothagudem Distrct.

That the plaintiff filed the above suit for recovery of money against you. Inspite of summons sent to you, you are evading to receive the summons on one or other pretext. Take note that the above case is posted on **04-12-2023**. If all of you fails to appear before this Hon'ble court either person or through the counsel on **04-12-2023 at 10.30 AM** the matter will be determined exparte.

// By order of the Court//
A. PARVATHI
Advocate for plaintiffs
Kothagudem Kothagudem
Dt: 21.11.2023 Cell : 7569887728

FORMAT C-1 SECOND TIME PUBLICATION
Declaration about Criminal Cases

(As per the judgment dated 25th september, 2018, of Hoble Supreme Court in WP (civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS.**
Name *of* the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
Name of State MT : **TELANGANA STATE**
1) Name *of* the Constituency : **115-WYRA (ST)**
Name *of* the candidate : **RAMDAS MALOTH**, H.NO.8-38, EDURUGADDA (VILL) LAXMIDEVIPALLI(M), BHADRADRI KOTHAGUDEM (DIST)

I Stalin Chilakabatthini (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1	I Addl. Judicial First Class Magistrate at Kothagudem	C.C.No.536/ 2018	Examination Stage	U/Secs 143,341 r/w.149 of IPC obstructing the vehicles of the people, by gathering together on the public place
2	II Addl. Judicial First Class Magistrate at Kothagudem	C.C.No.1003/ 2019	Appearance Stage	U/Secs 341, 143, r/w.149 of IPC obstructing the vehicles of the people, by gathering together on the public place
3	III Addl. Judicial First Class Magistrate at Kothagudem	C.C.No.389/ 2014	Summons Stage	U/Sec 448,186 of IPC Obstructing public servant while discharging duties

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of Offices & punishment imposed	Maximum Punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- RAMDAS MALOTH
(Candidate of Indian National Congress)

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం | నవంబర్ 22 2023 | www.navatelangana.com

చట్టాలపై అవగాహనతో విచక్షణ

• జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావీద్

నవతెలంగాణ-కారేపల్లి

చట్టాలపై అవగాహన ఉంటే విచక్షణ కోల్పోవటం ఉండదని ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ జావీద్ పాషా అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం మేకల అశ్రమ పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ఈసదస్సులో జడ్జీ మొహమ్మద్ అబ్దుల్ జావీద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలను, హక్కులను తెలుసుకోవాలని, వాటి పట్ల అవగాహన ఉంటే వాటిని గౌరవించటం జరుగుతుందన్నారు.



విద్యార్థులు బారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్నారు. ఏజన్సీ ప్రాంతంలో విద్యార్థులు ఏజన్సీ చట్టాలతో రక్షణ ఎలా పొందవచ్చో వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందన్నారు. ఈకార్యక్రమంల ఇంచార్జీ హెచ్ఎం ఇస్లావత్ హచ్యా, డిప్యూటీ వార్డెన్ ఎ.సుస్మిత, ఉపాధ్యాయులు సూర్య, భాస్కర్‌రావు, చంద్రయ్య, మోహన్, సీతారాం, మోహన్, మానస తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం రూరల్ మండలం పడమటి తండా గ్రామానికి చెందిన సుమారు 50 మందికిపైగా ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మంగళవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వీరికి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, బానోతు రవి, బానోతు సురేష్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో మాళోతు నరేష్, మాళోతు వినోద్ కుమార్, బాణోతు నాగరాజు, మాలోతు బాలకృష్ణ, భూక్య వీరన్న తదితరులు ఉన్నారు.

కూసుమంచి : కూసుమంచి మండలం కోక్యాతండా గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. మంగళవారం ఖమ్మంలో పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పి స్వర్ణకుమారి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ యర్రా నాగుల పాండ్యా, బానోతు రామారావు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.

బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్లో వైలెట్ కలర్స్ డే

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో మంగళవారం వైలెట్ కలర్స్ ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలను వైలెట్ కలర్ బెలూన్స్‌తో అందంగా అలంకరించారు. అంతేకాకుండా అందరూ దుస్తులు కూడా వైలెట్ కలర్స్‌తో పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని కలర్స్ వేలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, వైలెట్ కలర్ గొప్పతనాన్ని గురించి ఆ రంగులో ఉండే ఫలాలు, కూరగాయల వల్ల కలిగే ప్రయోజనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలోని విద్యానగర్‌లో చోరీ

31కాసులు బంగారం, 1.5కిలోల వెండి, రూ.1.5లక్షల నగదు అపహరణ

సీఐ ఆధ్వర్యంలో క్లూస్‌టీం వేలిముద్రల సేకరణ

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌లో రతికంటి ప్రభాకర్ అనే అతని ఇంట్లో భారీ చోరీ జరిగింది. 31 కాసుల బంగారం, 1.5 కిలోల వెండి ఆభరణాలు, రూ. 1.5లక్షల నగదును దొంగలు దోచుకెళ్లారు. ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రాత్రి 8గంటల ప్రాంతంలో తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారు. తీర్థయాత్రలు ముగించుకొని మంగళవారం తెల్లవారు జామున 3:30గంటలకు ఇంటికి తిరిగొచ్చే సరికి ప్రధాన ద్వారం పగలగొట్టి ఉండటాన్ని చూశారు. కంగారుపడిన కుటుంబ సభ్యులంతా ఇంట్లోకెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సీఐ మోహన్‌బాబు సిబ్బందిని తీసుకొని ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు. బీరులో దాచి ఉంచిన పైన తెలిపిన బంగారం, వెండి, నగదు అపహరణకు గురైనట్లు బాధితుడు ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సొత్తు విలువ నగదుతో పాటు సుమారు రూ. 8లక్షల వరకు ఉంటుందని అంచనా. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో గోకినేపల్లిలో పలు పార్టీల నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆపార్టీ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస యాదవ్ మంగళవారం తెలిపారు. ఉసికల నాగరాజు, రవి, సురేష్, సీత, శెట్టి రామ్మూర్తి గుంజులూరి వెంకటనారాయణ, జాను, ధారావత్ సీతారాం, గుగులోత్ దసరా, ఎస్కె ఇస్మాయిల్, ఫిరోజ్, రాంబాబు, రాముడు, తోటమల్ల వంశీ, నాగుల్ మీరా, కొండమీద నాగులు, పోతులు, పాలకుర్తి వెంకన్న, సురేష్, నల్లగొండ గోపి, శ్రీను బిఆర్ఎస్‌లో చేరారని మీగడ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పెద్దపొంగు రాంబాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ కార్యదర్శి తోటమల్ల గురుమూర్తి, నాయకులు పయ్యావుల వెంకటేశ్వరరావు, శరత్, రవికాంత్ రాజు, శ్రీను, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఆర్‌బీజీఎన్ఆర్'కు అటానమస్ హోదా పొడిగింపు

ఖమ్మం : నగరంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల అటానమస్ హోదాను మరో పదేళ్ల 2033 వరకు పొడిగిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలనే న్యాక్ అక్రెడిటేషన్‌లో ఏ ప్లస్ ప్లస్, 3.64 సీజీపీఏ పాయింట్స్ సాధించి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును సాధించి, కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో అతిపెద్ద అటానమస్ కళాశాలగా నిలిచిందని తెలిపారు.

పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మండలపరిధిలో అమ్మపేటలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు వేల్పుల భద్రయ్య, గ్రామశాఖ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వరరావు, సినియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, డేగల లక్ష్మణ్, ఊటుకూరి యాలాద్రి, ఊటుకూరి అశ్వని, ఊటుకూరి వెంకటేశ్వర్లు, ఊటుకూరి అచ్యుత, ముప్పిడి మల్లయ్య, ఊటుకూరి భూషి తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమాన్ని విస్మరించిన కేసీఆర్

• బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కృష్ణారావు

నవతెలంగాణ-ఖమ్మం



రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని కేసిఆర్ ప్రభుత్వ పూర్తిగా విస్మరించిందని బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కెవి. కృష్ణారావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి సంక్షేమ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో కేసిఆర్ బిసిల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. మన భవిష్యత్తు బాగుపడాలంటే తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ తమ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేయటమే కాకుండ పది నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్డులను అత్యధిక మెజారిటీతో గెలిపించట కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్, జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు గునగంటి వీరన్న, అరెంపుల లక్ష్మణ్, టి. రవి, తేజ, డి.శ్రావణ్, ఏ.బాను, శ్రీనివాసు, రాజేందర్, నాగేశ్వరావు, విరేశ్వరావు, సోమశేఖర్, రాజశేఖర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ 'సింపోజియం'

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లిలోని కొత్తూరు మదర్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం మంగళవారం ప్రారంభమైంది. ఈ సింపోజియంలో కళాశాలకు చెందిన ఈసీఈ, సీఎస్ఈ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రజెంటేషన్ అంశాలపై విద్యార్థులు పోటీ పడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈసీఈ విభాగం నుంచి టెక్నికల్ క్విజ్‌లో నలుగురు సభ్యులుగా రెండు వేర్వేరు టీమ్‌లు పోటీలు పడి ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారని ఆయన తెలిపారు. ఇదే విభాగం నుంచి పేపర్ ప్రజెంటేషన్‌లో ఇద్దరు విద్యార్థుల టీం ద్వితీయ బహుమతిని పొందిందన్నారు. సీఎస్‌సీ విభాగం నుంచి పేపర్ ప్రజెంటేషన్‌లో ఇద్దరు సభ్యులు గల టీం తృతీయ బహుమతిని పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచం, సమాజంతో పోటీ పడాలంటే పుస్తక పఠనంతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. సింపోజియంలో బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఛైర్మెన్ కంచర్ల సత్యనారాయణ, ఆయా విభాగాల అధిపతులు, ఇంజినీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్ అభినందించారు.

మాచర్ల భారతి గెలుపుకై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి మాచర్ల భారతిని గెలిపించాలంటూ పార్టీ శ్రేణులు మంగళవారం ఇంటింటి నిర్వహించారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాడే మాచర్ల భారతికి సుత్తి గొడవలి నక్షత్రం పై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ఎల్డీయం కాంగ్రెస్ పార్లమెంటరీ ఛైర్మెన్ రామారావు

నవతెలంగాణ-కొణిజర్ల

కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్‌ని గెలిపించాలని ఎల్డీయం కాంగ్రెస్ పార్లమెంటరీ ఛైర్మన్ సూరంపల్లి రామారావు మంగళవారం మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ రిపేర్ చేస్తూ కాంగ్రెస్ కి ఓట్లు వేసి గెలిపించాలని విన్నూత్నంగా ప్రచారం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమౌతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని గెలిపించాలన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన సీపీడీ బృందం

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, కలకోట, ఆళ్ళపాడు ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సీపీడీ (కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్) బృందం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న తొలిమెట్టుకు సంబంధించి సమగ్ర అంశాలను పరిశీలించారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను, ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రకాల రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో వృత్తి నైపుణ్య అభివృద్ధి నిరంతరం మెరుగుపరుచుకునే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కనీస సామర్థ్యాల సాధనే తొలిమెట్టు లక్ష్యమని చెప్పారు. ఉపాధ్యాయులు పనితీరు బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, శ్రావణ్ కుమార్, సునంద పాల్గొన్నారు.

విద్యార్థుల అల్పాహారానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోనే ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకుగాను మంగళవారం కర్నాటి అనిల్ కుమార్ పదివేల రూపాయల నగదును మంగళవారం వితరణగా అందజేశారు. సామాజిక సేవా కార్యకర్త మరీదు బరకయ్య విద్యార్థులకు అల్పాహారం అందించేందుకుగాను దాత అనిల్ కుమార్‌ను కలిశారు. స్పందించిన ఆయన నగదు సహాయం చేయడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చెబియం శ్రీలత, సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎస్ఎంసీ ఛైర్మెన్ బండి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఖమ్మం
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

ఐద్వా నాయకురాలు చంద్రకళ మృతి

నివాళ్లర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి మండలం చీమలపాడుకు చెందిన ఐద్వా నాయకురాలు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు భద్రయ్య సతీమణి ఎరిపోతు చంద్రకళ (56) మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా గుండెసంబంధిత వ్యాధితో బాధపడుతున్న చంద్రకళ చికిత్స తీసుకుంటున్నారు. పరిస్థితి విషమించి మృతి చెందారు. చంద్రకళ మృతి విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మూడు శోభన్, జిల్లా నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు చీమలపాడు వెళ్ళి చంద్రకళ మృతదేహాన్ని సందర్శించారు. మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళు ఆర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా మాట్లాడుతూ చంద్రకళ మృతి ఆమె కుటుంబానికే కాక చీమలపాడు ప్రాంతంలో ఉద్యమానికి తీరన లోటన్నారు. నివాల్లర్పించిన వారిలో ఐద్వా రాష్ట్ర నాయకులురాలు మెరుగు రమణ, సీపీఎం నాయకులు కరపటి సీతారాములు, మద్దెల నాగయ్య, యనమగండ్ల రవి, మాలోత్ రాంకోటి, మన్నెం బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

సేవకుడిలా పనిచేసే 'సండ్ర' ను గెలిపించండి

- కుటుంబం కంటే ఆయనకు ప్రజలే ముఖ్యం

- ప్రచారంలో సండ్ర సతీమణి మహాలక్ష్మి

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గత 15 యేండ్లుగా మీ మధ్యనే ఉంటూ సేవకుడిలా పనిచేస్తున్నారని సండ్ర సతీమణి మహాలక్ష్మి ప్రజలకు వివరించారు. సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ మహాలక్ష్మి మంగళవారం హనుమాన్‌నగర్‌లో ప్రచారం నిర్వహించారు. సేవకుడిలా పనిచేసే సండ్రను మళ్లీ ప్రజలు ఆశీర్వదించి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించడం ద్వారా సత్తుపల్లి అభివృద్ధి దిశగా ముందుకు పోతుందని ఆమె అన్నారు. కుటుంబం సభ్యుల కంటే ఆయనకు నియోజకవర్గ ప్రజలే ముఖ్యమనే విషయాన్ని గత 15 యేండ్లుగా భార్యగా గమనిస్తున్నానన్నారు. మొదట్లో ఉన్న విధంగా సత్తుపల్లి లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో సత్తుపల్లిని అభివృద్ధి చేశారన్నారు. అభివృద్ధి ఇంతటితో ఆగకుండా ఉండాలంటే సండ్రను తప్పని సరిగా గెలిపించాలని మహాలక్ష్మి కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మేకల భవాని, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు రూత్ క్రిస్టియానా, నాయకులు నరుకుళ్ల శ్రీనివాసరావు, గాదె సురేశ్, మాధురి మధు, సుంక వాసుదేవరావు, నాయకురాళ్లు రామిశెట్టి రాజేశ్వరి, ఇందిర, శోభ, కృష్ణవేణి, నాగమణి, రాణి, స్నేహ, భవిత పాల్గొన్నారు.

భట్టి గెలుపు కోసం తనయుడు బైక్ ర్యాలీ

నవతెలంగాణ-చింతకాని



సీఎల్పీ నేత మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క గెలుపు కోసం తనయుడు సూర్య విక్రమాదిత్య చింతకాని మండల వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా సుమారు 1200 మోటార్ సైకిల్‌తో జరిగిన ర్యాలీ భట్టి విజయోత్సవ ర్యాలీని తలపించింది. ఈ సందర్భంగా లచ్చగూడెంలో జరిగిన కార్యక్రమంలో సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ నాలుగో సారి భట్టి విక్రమార్క గెలిపిస్తే రాష్ట్రాన్ని నడిపించే నాయకుడు అవుతాడని అభివృద్ధిలో మధిర అగ్రభగాన ఉంటుందని, తన తండ్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు, పీపుల్స్ మార్చ్ పేరుతో తన తండ్రి రాష్ట్రవ్యాప్తంగా చేసిన పాదయాత్రలో తెలుసుకున్న తెలంగాణ సమస్యలు మొత్తం పరిష్కారం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల స్కీములు ప్రకటించిందని, వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని, నియోజకవర్గం ప్రజలు తన తండ్రిని ఆశీర్వదించాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు భాస్కర్, గోపి, కిషోర్, కొప్పుల గోవిందరావు, ఓర్సు వీరభద్రం, షేక్ మజీద్, బండెల నాగార్జున, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జమ్ముల జితేందర్ రెడ్డి, మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు, టిడిపి మండల అధ్యక్షుడు నున్న తాజుద్దీన్ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

పోడు పోరాట యోధుడిని గెలిపించుకుందాం

అసెంబ్లీకి భూక్యా వీరభద్రంను పంపించాలి

పోడు చేలల్లో సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి



పోడు పోరాట యోధుడు వైరా నియోజవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించుకుందామని పోడు రైతులు ప్రతిన పూనారు. మంగళవారం కారేపల్లి మండలం కోమట్లగూడెం, కారేపల్లి, గాదెపాడు గ్రామాల్లోని పోడు చేలలో ప్రచారం నిర్వహించారు. పోడు చేలలో పనులు చేస్తున్న పోడు రైతులు, కూలీలను కలిసి ఓట్లను అభ్యర్ధించారు. మా పోడు కోసం పోరాడి సాధించి పెట్టిన సీపీఎంను వైరా నియోజవర్గంలో గెలిపించుకుంటామని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు మెరుగు రమణ మాట్లాడుతూ పోడు సాగుదారులపై ప్రభుత్వ నిర్భంధాలు తొలగాలంటే సీపీఎంకు పట్టం కట్టాలని కోరారు. కారేపల్లిలో నిర్వహించిన ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పోడు పోరాటం చరిత్రాత్మకమైనదన్నారు. కారేపల్లి పోడు పోరాటం రాష్ట్రంలో పోడు పోరాటాలకు స్ఫూర్తి నింపిందన్నారు. పేద సాగు పోడుపై నిర్బాంధాలు లేకుండా ఉండాలంటే భూక్యా వీరభద్రంను సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కే.ఉమావతి, కేసగాని రాంమ్మూర్తి, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, ఇల్లంగి పిచ్చయ్య, ఈసాల వెంకటేశ్వర్లు, భూక్యా లక్ష్మన్, ఎండీ ఇస్మాయిల్, కేసగాని ఉపేందర్, తుపాకుల దర్గులు, మురళి, సుజాత, రంజిత్, లక్ష్మి, సూర్యనారాయణ, సుజాత, పద్మ, జగ్గమ్మ, జ్యోతి, తొగరు రామస్వామి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కు వేసే ప్రతి ఓటు ఒక వజ్రాయుధం

ఎర్రజెండా అన్నివర్గాల ప్రజలకు అండ

సీపీఐ(ఎం) నేతలు బొంతు రాంబాబు, బుర్రి ప్రసాద్

నవతెలంగాణ-వైరాటౌన్



బలహీనుల వెనక ఉన్న బలం సీపీఐ(ఎం) అని, ఎర్రజెండా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని, సీపీఐ(ఎం) కు వేసే ప్రతి ఓటు ఒక వజ్రాయుధమని, ఓటు దోపిడీని అంతం చేసేందుకు, ప్రజలందరి సమస్యలపైన పోరాడేందుకు మరింత శక్తిని ఇస్తుందని, చైతన్యవంతమైన వైరా ఓటర్లు ఆలోచించాలని, ఆ పార్టీ అభ్యర్థి భూక్యా వీరభద్రంకు ఓట్లు వేసి ఓటు గౌరవాన్ని పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు కోరారు. సోమవారం రాత్రి వైరా మున్సిపాలిటీ పరిధిలోని బీసీకాలనీ, ఎస్టీ కాలని, లాలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాలాపురం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలలో బొంతు రాంబాబు మాట్లాడుతూ సిపిఐ(ఎం) అభ్యర్థులకు పదవులు, సంపాదన ధ్యాస ఉండదని, కేవలం ప్రజా సమస్యలు ప్రధాన ఎజెండాగా పనిచేస్తారని, ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కొరకు పోరాటాలు నిర్వహిస్తారన్నారు. పోడు పట్టాలు, రైతులు, కూలీలు, దళితులు, గిరిజనులు, చిరు వ్యాపారులు, పేద ప్రజలు అన్ని వర్గాల సమస్యల పైన సిపిఐ(ఎం) అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.
రైతులకు సాగునీరు అందించాలని, గిట్టుబాటు ధరలు కల్పించాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ(ఎం) పార్టీకి ఉందన్నారు. భూక్యా వీరభద్రంకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ కార్మికులు తదితర కార్మికుల సమస్యలపై సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. గతంలో వైరాలో గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా పార్టీలు మారిన చరిత్ర ఉందని, డబ్బులు పెట్టి ఓట్లు కొనుక్కొని కోట్లకు అమ్ముడుపోయే అభ్యర్థులకు ఓటు వేయొద్దని, అన్ని వర్గాల ప్రజల సమస్యలపైన నిజాయితీగా నిలబడి నికరంగా పోరాడుతున్న సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపిస్తే మరిన్ని ప్రజా పోరాటాలు చేస్తానని, ఒక సేవకుడిగా ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, బాజోజు రమణ, తూము సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జున్, రాచబంటి బత్తిరన్న, అనుమోలు రామారావు, పారుపల్లి కృష్ణారావు కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్ జమాల్ సాహెబ్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మచ్చా కృష్ణమూర్తి, సంక్రాంతి నరసింహారావు, సంక్రాంతి పురుషోత్తం, షేక్ రహీం, సపావత్ బాలాజీ, మాడ పాటి రామారావు, ఎనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, రుద్రాక్షుల నరసింహచారి, నూకల వెంకటేశ్వర రావు, షేక్ నాగుల్ పాషా, ఓర్సు సీతారాములు, దేవుళ్ళ కృష్ణ, చావా కళావతి, తాటి కృష్ణకుమారి, బందెల అమృతమ్మ, దేవబత్తిని లక్ష్మీతులసి, దేవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

78 సీట్లతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం

ఉమ్మడి రాష్ట్రానికి కరెంటును ఇచ్చిందే కాంగ్రెస్సే

నాకు భయపడే కేసీఆర్ దళిత బంధు పెట్టిండు

45 వేల మెజార్టీతో మధిరలో గెలవబోతున్నాం

విలేకరుల సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ముదిగొండ



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సునామి రాబోతుందని, 78 సీట్లతో రాష్ట్రంలో అధికారం చేపట్టబోతున్నామని సిఎల్పీ నేత, కాంగ్రెస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలో బాణాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యమంటే కేసీఆర్‌కి ఏం తెలుసు అని ప్రశ్నించారు. పని లేని వాళ్లకు పని కల్పించడం, నీళ్ల లేని వాళ్లకు నీళ్ల అందించిందన్నారు. భూస్వాముల నుండి భూములు తీసుకుని పేదలకు పంచటం, ఇల్లు లేని వాళ్లకు ఇల్లు మంజూరు చేయటం ఇంటి స్థలాలు ఇవ్వటం ఇందిరమ్మ రాజ్యంలో జరిగిందన్నారు. పెన్షన్‌లు ఇవ్వటం ఇందిరమ్మ రాజ్యమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక పవర్ ప్రాజెక్టులను డిజైన్‌తో, నిర్మాణం చేసి కరెంటు వెలుగులను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తెలంగాణ రాష్ట్రం విభజన జరిగిన సమయంలో కూడా సోనియా గాంధీ నాలుగు శాతం పవర్ ఎగస్ట్రా కేటాయించిందన్నారు. రాష్ట్రానికి కాంగ్రెస్ కావాలన్నా కరెంటు కావాలని కేసీఆర్ మాట్లాడుతున్నాడని, రాష్ట్రానికి కరెంటు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి మొదలుపెట్టింది యాదాద్రి భద్రాద్రి, నిర్మించి ఉపయోగం లేకుండా చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పాదయాత్ర ద్వారా వచ్చిన ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆసమస్యలు పరిష్కారానికి ఆరు గ్యారెంటీలు పథకాలను ప్రవేశపెట్టామన్నారు. కేసీఆర్ లా ప్రగతి భవనం, ఫామ్ హౌస్‌లో పడుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు. రత్నాన్ని కాబట్టే మధిర ప్రజలు మూడుసార్లు గెలిపించి, నాలుగో సారి కూడా గెలిపించబోతున్నారన్నారు. మధిరలో 45 వేల నుండి 50వేల మెజార్టీతో గెలవబోతున్నానని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ఇల్లెందు, సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య దళసింగ్ నాయక్, మొక్క కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



పోరాట వారసత్వం కలిగిన నాకు ఓటేసి గెలిపించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజ్ఞప్తి
- రోడ్ షోకి విశేష స్పందన



నవతెలంగాణ-ఖమ్మం

పోరాట వారసత్వం కలిగిన తనకు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం టూటౌన్‌లోని బస్‌డిపో రోడ్, మామిళ్లగూడెం, రాపర్తినగర్, బురాన్‌పురం, ఎన్ఎస్‌పి క్యాంప్, రేవతి సెంటర్ ప్రాంతాలలో యర్రా శ్రీకాంత్ రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ టూ టౌన్ ప్రాంతంలో సీపీఎం అధ్వర్యంలో మామిళ్లగూడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎంనే అన్నారు. తనను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని, మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు తుమ్మ విష్ణు, దొంగల తిరుపతిరావు, నంధిపాటి మనోహర్, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల సుదర్శన్, నాయకులు మచ్చ సూర్యం, లక్ష్మి, నర్రా రమేష్, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, జే.వెంకన్నబాబు, భూక్యా ఉపేందర్ నాయక్, యాట రాజేష్, బి.సాగర్, కే.రాజేష్, యమ్‌డి. గౌస్, సిహెచ్. భద్రం, షేక్ హుస్సేన్, పకిర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి బిక్షం పాల్గొన్నారు.



దళితబంధు ఇప్పుడు గుర్తుకొచ్చిందా..?

- మాయమాటలు నమ్మొద్దు
- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి

నవతెలంగాణ- తల్లాడ

'ఎన్నికలు వచ్చేసరికి దళితబంధు గుర్తుకొచ్చిందా..ఐదేండ్లు ఇవ్వకుండా ఏం చేశారు... మాయమాటలు నమ్మి మోసపోవదు' అని సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి దొరల పాలన నుండి విముక్తి పొందాలన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలంటూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారి సత్తుపల్లి నియోజకవర్గం నుండి మహిళకు అవకాశం వచ్చిందని, చేతి గుర్తుకు ఓటు వేసి తను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఐదేండ్లు దళితులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేదలందరికీ ఆరుగ్యారెంటీలు మూడు నెలల్లో అమలు చేస్తామన్నారు. గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, కేతినేని హరీష్, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి... పథకాలు మీ ఇంటి ముందుకు వస్తాయి

- జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్

నవతెలంగాణ-కల్లూరు

అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానందును మెజార్టీ ఇచ్చి గెలిపించండి, కాంగ్రెస్ చేపట్టిన పథకాలు మీ ఇంటి ముందుకు వస్తాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. కల్లూరు మేజర్ పంచాయతీ పరిధిలోని మంగళవారం శాంతినగర్‌లో ఇంటి, ఇంటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని, సిపిఐ, తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కి ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, టిడిపి నాయకులు యాకూబ్ కట్టా గోపాలరావు. పెద్ద పోయిన రాం నరసింహారావు పాల్గొన్నారు.

కండువాలు మార్చే వారిని ఓడించండి

- పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయమని పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గొల్లపాడు, ఊటవాగు తండా, తీర్దాల, డాక్య తండా, మద్దివారిగూడెం, పోలిశెట్టి గూడెం, మంగళగూడెం గ్రామాల్లో మంగళ వారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. పూలమాలలతో, హారతులతో మహిళలు, యువతీ, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సభలల్లో తమ్మినేని మాట్లాడుతూ అనుక్షణం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసి సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. దళితుల, గిరిజనుల, అట్టడుగు వర్గాల సమస్యల పైన నిత్యం ప్రభుత్వాలతో పోట్లాడి, ప్రశ్నించే కమ్యూనిస్టు నాయకులను చట్టసభల్లోకి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాలేరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బడా కాంట్రాక్టర్లని డబ్బు సంచులతో ప్రజలను ప్రలోభ పెట్టేందుకు వస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో వారి మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. వారు ఒక గుర్తుపై గెలిచి అధికారంలో ఎవరు ఉంటే వారి పక్షాన చేరుతారని, కండువాలు మార్చే నాయకులను ఓడించి నిజాయితీపరులకే పట్టం కట్టాలని తెలిపారు.తన తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని 50 ఏళ్లుగా పట్టిన జెండాను విడవకుండా పేదల కోసం పనిచేస్తున్నానని, ఎర్రజెండా చరిత్రను, తన చరిత్రను గుర్తుంచుకొని ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలో ఐదో నెంబర్ పై ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు, మద్ది వెంకటరెడ్డి, కొప్పుల రామయ్య, లాల్ బాబు, దుండిగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తనయుడి గెలుపు కోసం తల్లి ప్రచారం



నవతెలంగాణ-ఎర్రుపాలెం

ఈనెల 30న జరగనున్న శాసన సభ ఎన్నికలలో సీపీఐ(ఎం) మధిర నియోజవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ తల్లి వెంకటమ్మ, భార్య సునీత పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంతో పాటు మీనవోలు తదితర గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే భాస్కర్‌ని గెలిపించాలని గడపడ గడపకు ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన తమ అమూల్యమైన ఓట్లను వేసి ఆత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, మండల కమిటీ నాయకులు రామిశెట్టి సురేష్, షేక్ నాగుల మీరా, కుర్ర వెంకటరామయ్య, అంకాలరావు, హుస్సేన్‌రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాన్ కట్టి...టీ పెట్టి...చెప్పులు కుట్టి

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ వినూత్న ప్రచారం

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 45వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. స్టేషన్‌రోడ్‌లో గల పాన్‌షాప్ నందు స్వయంగా పాన్ కట్టి అక్కడికి వచ్చిన ప్రజలకు అందించి ఓట్లు అభ్యర్థించారు. స్టేషన్‌రోడ్ సెంటర్‌లో చెప్పుల దుకాణం నందు చర్మకారుడితో కలిసి చెప్పులు కుట్టి తాను బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నానని తెలిపారు. అనంతరం టీ హెూటల్ నందు స్వయంగా పాలు, టీ పొడి వేసి చాయ్ చేసి అక్కడ ప్రజలకు అందించారు. మహిళలు, చిన్నారులతో సెల్ఫీలీ దిగుతూ..కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కార్ స్టిరింగ్‌ను చూపిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని 33, 34వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు.



ప్రయివేట్ ఉద్యోగులకు అండగా ఉంటాను

ఖమ్మం : ప్రయివేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారించడంలో వారికి అండగా నిలుస్తానని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని టీఎన్జీఓ ఫంక్షన్ హల్‌లో తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం (టిపియుఎస్) ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మారేపల్లి వెంకట్ ఆధ్వర్యంలో ప్రయివేట్ ఉద్యోగులతో కలిసి పువ్వాడ అజయ్ కుమార్‌కు మద్దతుగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు వారికి చేరువ చేశామని తెలిపారు. కార్మికశాఖ ద్వారా ప్రయివేట్ ఉద్యోగులు, కార్మికులు లబ్దిపొందెలా సీఎం కేసీఆర్ అన్ని విధాలా ఆదుకున్నారని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ప్రైవేట్ ఉద్యోగుల ఉద్యోగాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు.ప్రైవేట్ ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని పువ్వాడ హామీ ఇచ్చారు. ఖమ్మంలో చేసిన అభివృద్ధిని, గత పాలకుల అభివృద్ధిని పోల్చి చూసుకుని ఓటు వేయాలని సూచించారు. ఈ ఆత్మీయ సమావేశంలో ప్రయివేట్ ఉద్యోగ సంఘం సభ్యులు షేక్.రెహమాన్, వీనం కోటి, గుడిపాటి రామకృష్ణ, ఆలూరి నరేంద్ర గౌడ్, పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ గెలుపుకై సతీమణి వసంతలక్ష్మి ప్రచారం

బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ మంగళవారం ఖమ్మం నగరం 52వ డివిజన్‌లో అజయ్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఖమ్మం కోసం ఎంతో శ్రమించి అభివృద్ధి చేసిన అజయ్ కుమార్‌కి అండగా నిలవాలని కోరారు. కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, కొల్లు పద్మ, బత్తుల తిరుమలరావు, సూత్రాల శ్రీనివాస్, నన్నే బోయిన సురేష్, ఖాదర్, మేడేపల్లి రమేష్, పువ్వాడ పార్థసారథి, ఫకద్దీన్, పాషా, కాసిమళ్ళ భవాని, వీరయ్య రాజు పాల్గొన్నారు.



డబ్బు సంచులతో గెలవాలనుకునే వారికి బుద్ధి చెప్పండి

- నియోజకవర్గం అభివృద్ధి కాంక్షించేవారు సీపీఐ(ఎం)కి ఓటు వేయాలి
- మాజీ పార్లమెంటు సభ్యులు బాబురావు




నవతెలంగాణ-భద్రాచలం రూరల్

డబ్బు సంచులతో గెలవాలనుకునే వారికి బుద్ధి చెప్పాలని, భద్రాచలం ముక్కలుగా చేసి పోలవరానికి బలి చేసే కుట్రలు పన్నిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, భద్రాచల నియోజకవర్గ చైతన్యాన్ని చాటాలని మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య భద్రాచలం పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని మీడియం బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పోలవరం ముప్పు పేరుతో నాలుగు మండలాలు జిల్లాలు విభజన పేరుతో రెండు మానాలు భద్రాచలం నియోజకవర్గం నుండి దూరం చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నియోజవర్గానికి తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు.

ఎన్నికలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే సీపీఐ(ఎం) అభ్యర్థికే గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అన్ని సర్వేలు చెబుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం నియోజవర్గంలో గత ఐదు సంవ త్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టిం చాలంటే అది ఒక్క సీపీఐ(ఎం)తోనే సాధ్యమని ఆయన అన్నా రు. ఇప్పటిదాకా భద్రాచల నియోజకవర్గ చరిత్రలో ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన ప్రజాప్రతినిధుల చరిత్రలు చూసి ఈ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న వయసునుండే ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న నవ యువకుడు కారం పుల్లయ్యకు ఓటు వేసి నిజాయితీ నిస్వార్థ రాజకీయాలను బతికించాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య

ఐదు సంవత్సరాలుగా అభివృద్ధిలో నిలిచిపోయిన భద్రాచలం నియోజకవర్గం పనిచేస్తానని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య హామీ ఇచ్చారు. పట్టణంలో 200 పడకల ఆసుపత్రి ఉన్న వైద్య సిబ్బంది లేక ఏజెన్సీలో అనేకమంది ప్రాణాలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచాక మొదటి ప్రాధాన్యత విద్య వైద్యానికే కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేలాగా కృషి చేస్తానని అన్నారు. భద్రాచల పట్టణ ముంపు సమస్య పరిష్కారం కోసం కరకట్ట ఎత్తు పొడవు పెంచడం కోసం అసెంబ్లీలో ఆందోళనకు దిగి భద్రాచల సమస్యను అసెంబ్లీలో వినిపిస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) ఎంపీలతో కలిసి ఐదు పంచాయతీలను భద్రాచలంలో తీసుకొచ్చేందుకు పోరాటాన్ని ఉధృతం చేస్తానని ఈ పోరాటంలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి కచ్చితంగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరస సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, నాదెండ్ల లీలావతి, సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం.వి.ప్రసాద్ రావు, డి.లక్ష్మి, ఉస్తెల జ్యోతి, లక్ష్మీకాంత్, జీవనజ్యోతితో పాటు వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలో ఇంటింటి ప్రచారానికి వెళుతున్న కారం పుల్లయ్యకు ప్రజలు అడుగడుగున పూలమాలలతో సత్కరించి హారతులతో ఆహ్వాన పలుకుతూ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు.

పార్టీ మారినా...అభివృద్ధి చేసి చూపించా

- మరోసారి గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా
- రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



నవతెలంగాణ-ఇల్లందు

తాను పార్టీ మారినప్పటికీ నియోజకవర్గాన్ని రూ.1,850 కోట్లతో అభివృద్ధి చేశానని దశాబ్దాల ప్రజల కోరికలు నెరవేర్చానని బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ అన్నారు. పట్టణంలోని 4 నుండి 12 నెంబర్ వార్డులలలో మంగళవారం రోడ్ షో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మెన్ మడత వెంకట గౌడ్ ఆధ్వర్యంలో ఏక్తా హౌజ్ ప్రాంగణంలో 8వ వార్డు ప్రజలు హరిప్రియకు బ్రహ్మరథం పట్టారు. డప్పువాయిద్యాలతో హారెత్తించారు. మహిళలు హరిప్రియకు నుదుట తికలం దిద్ది హారతులు ఇచ్చి పూలమాలలతో స్వాగతం పలికారు. ప్రధానంగా ప్రజల దశాబ్దాల కల బస్‌డిపో, 100 పడకల ఆసుపత్రి, రోగులకు డయాలసిస్ కేంద్రం నిర్మింపజేశానన్నారు. పోడు పట్టాలు ఇప్పించానని, రూ.కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ ద్వారా ఎండాకాలంలో సైతం ఇంటింటికి మంచినీరు సరఫరా జరుగుతోంద న్నారు. వార్డుకు రూ.25 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏమి కావాలని కోరితే అన్ని నిర్మింపజేశానన్నారు. బ్యాలెట్‌లో 5వ నెంరబ్ కారు గుర్తుకు ఓటేయాలని మరోసారి ఎంఎ ల్ఏగా గెలిపించాలని అభివృద్ధి దోహదం చేస్తానని హరిప్రియ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో గ్రంధాలయా సంస్థ అధ్యక్షులు దిండిగాల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జాని పాషా, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, టిబిజికెస్ నేత రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

- పొదెం వీరయ్యను గెలిపించండి
- పొంగులేటి, తుమ్మల




నవతెలంగాణ-చర్ల

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సీట్లు గెలిచి ఇందిరమ్మ రాజ్యాన్ని నెలకొల్పనున్నామని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మంగళవారం భద్రాచలం నియోజకవర్గంలో పొదెం వీరయ్య గెలుపును కాంక్షిస్తూ బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. జడ్పీటీసీ ఇర్పశాంత అధ్యక్షతన జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అన్యాయాలను వారు ఎండగట్టారు. సౌమ్యుడైన పొదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ పరుచూరి రవి, దేవ భక్తుని రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మడకం పద్మజ, నాయకులు సుందరి సురేష్, ఉపసర్పంచ్ సిరిపురపు శివలక్ష్మి నారాయణ, గుండె పూడి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లూరి మురళి, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన పోవాలని, ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మెన్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ములకపాడు సెంటర్ నుండి లక్ష్మీనగరం వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం లక్ష్మీనగరం సెంటర్‌లో జరిగిన కార్నర్ సమావేశంలో వారు మాట్లాడారు. హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే భద్రాద్రిని అగ్రగామిగా అభివృద్ధి చేసే భాద్యత మేము తీసుకుంటామని వారు అన్నారు. అదేవిదంగా భద్రాచలం అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) పార్టీ నుండి హ్యాట్రిక్ ఎమ్మెల్యేలు పని చేసిన అమరజీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు ప్రజా ఆమోదయోగ్యంతో నీతి వంతమైన పాలన అందించారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు కొడాలి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు లంకా శ్రీనివాసరావు, టీడీపీ మండల అద్యక్షులు కొమరం దామోదర్‌రావు, సీపీఐ నాయకులు రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం : రేగా

నవతెలంగాణ-పినపాక



ప్రజల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. మంగళవారం పినపాక మండలం సీతా రాంపురం, పోట్లపల్లి, గడ్డంపల్లి, జనంపేట, చెగర్షల గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సీతారాంపురం గ్రామం వద్ద గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి విజయ ఢంకా మోగించడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మెన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మెన్ రవి శేఖర్ వర్మ, జడ్పీటీసీ దాట్ల సుభద్ర దేవి, వాసు బాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

వలసవాదులు భారతీయులు కదా?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మచారి



నవతెలంగాణ-చర్ల

వలసవాదులు భారతీయులు కదా? వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఎందుకు నిలుపుదల చేయాలని సీపీఐ(ఎం) పార్టీ బూర్జువ పార్టీలను సూటిగా ప్రశ్నించింది. వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు రాకుండా అడ్డుకుంటున్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే తెలంగాణ రాష్ట్రంలో బీసీలుగా ఉన్న బోయలు, వాల్మీకిలతో సహా మరో తొమ్మిది కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని వెంకట చెల్లప్ప కమిషన్ వేసి తీర్మానం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆ తీర్మానానికి ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వైఖరి మూలంగానే రాష్ట్రంలోని వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు రావటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మచారి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నాపురం, ఎర్రంపాడు, తిప్పాపురం గోరుకొండ తదితర గ్రామాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఎందుకు వ్యతిరేకించలేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార బీఆర్ఎస్ స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇద్దరు ఆదివాసీ హక్కులకు వ్యతిరేకమేనని సీపీఐ(ఎం) పేర్కొన్నది. ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యని గెలిపిం చాలని ఆయన పిలుపునిచ్చారు. సున్నం రాజ య్య ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో వలససాధి వాసుల పిల్లలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇప్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య నాయకులు మడివి రమేష్, నల్లగట్ల మూర్తి ఆదివాసీ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

c m y k

ప్రతి బీదవాడికి సీపీఐ అండ

- నియోజకవర్గ అభివృద్ధిలో నా పాత్ర గణనీయం
- ఎన్నికల ప్రచారంలో కూనంనేని



నవతెలంగాణ-కొత్తగూడెం

ప్రతి బీదవాడికి సీపీఐ అండగా ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధిలో నా పాత్ర గణనీయంగా ఉందని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీజేఎస్, ప్రజాపంథా బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో కూనంనేని సుజాతనగర్ మండలంలోని అంజనాపురం, కొత్త అంజనాపురం పలు గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువకులు, వృద్ధులు నీరాజనాలు పట్టారు. ప్రచారంలో కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు నేను సుపరిచితుని పేదల బడుగుల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు.

ప్రతి గ్రామంలోని ప్రతి గడప తనకు తెలుసన్నారు. నవంబర్ 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి 200 మంది చేరిక



నవతెలంగాణ-దమ్మపేట

మండలంలోని ఆర్లపెంట గ్రామస్తులు కాక నాగమణి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నుంచి జడ్పీటీసీ సున్నం నాగమణి అనుచరులు 200 మంది మంగళవారం అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సోయం వీరభద్రం, వగ్గేల పూజ, బానోత్ పద్మావతి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, మండల నాయకులు ఉన్నారు.

పోరాటాల సారథి దుగ్గి క్రిష్ణను గెలిపించండి



నవతెలంగాణ-టేకులపల్లి

ప్రజా పోరాటాల సారథి సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి క్రిష్ణకు ఓట్లు వేసి గెలిపించాలని ఇల్లందు డివిజన్ నాయకులు వజ్జ సురేష్, మండల కార్యదర్శి ఈసం నర్సింహారావులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తగూడెం, బోడు, మొక్కంపాడు, లక్యతండ, పెట్రాంచెలక, తుమ్మలచెలక, అందుగులగూడెం, కుంటల్ల గ్రామాల్లో విస్తృతంగా బైక్ ప్రచారం, గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో వారు మాట్లాడారు. సీపీఐ(ఎం)ను గెలిపిస్తే అవినీతి, దౌర్జన్యాలు లేని పాలన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, బిజ్జ కోటేశ్వరరావు, కుంజ రమేష్, బుగ్గ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా యూనివర్సిటీస్ రెజ్లింగ్ పోటీలకు వినయ్ కుమార్ ఎంపిక



నవతెలంగాణ-కొత్తగూడెం

పంజాబ్ రాష్ట్రం చండీఘర్‌లో ఈనెల 27వ తేదీ నుండి మూడు రోజుల పాటు జరగనున్న ఆల్ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఎస్.వినయ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 20వ తేదీన హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో 97 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో పాల్గొని పలువురు జాతీయ స్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి యూనివర్సిటీ రాష్ట్ర జట్టులో స్థానం పొంది ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. కాకతీయ యూనివర్సిటీలో బీపీ ఈడీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్.వినయ్ కుమార్ గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఎస్.వినయ్ కుమార్‌ని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.దామోదర్, ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ. ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శి ఏ.వెంకట ప్రసాద్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యం. రమేష్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పి.నిహారిక, పలువురు కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

మోరంపల్లి బంజరలో మద్యం పట్టివేత

నవతెలంగాణ-బూర్గంపాడు

మండల పరిధిలోని మోరంపల్లి బంజరలో ఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మంగళవారం మద్యం పట్టు బడింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...పాల్వంచ నుంచి మణుగూరు వెళ్తున్న కారును అధికారులు తనిఖీ చేశారు. ఈ కారులో ఆరు ఫుల్ బాటిళ్ల మద్యం తరలిస్తున్నట్టు గుర్తించి మద్యాన్ని సీజ్ చేశారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కార్మికుల సమస్యలపై ప్రశ్నించే గొంతు సీపీఐ(ఎం)

- పుల్లయ్యను అసెంబ్లీకి పంపించండి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్



నవతెలంగాణ భద్రాచలం రూరల్

కార్మికుల హక్కులను కాపాడేందుకు అనేక రకాల పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం)కే కార్మికులు మద్దతుగా నిలిచి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎర్రజెండాని గెలిపించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్ పిలుపునిచ్చారు. సీఐటీయూ పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక అధ్యక్షత పట్టణంలోని షాప్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) అభ్యర్థికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజే పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. కారం పుల్లయ్యని గెలిపిస్తే మన పోరాటాలకు అండగా ఉంటాడని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు జి.లక్ష్మీకాంత్, ఎన్.నాగరాజు, అబ్బయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

అర్జున్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) ప్రచారం



నవతెలంగాణ-దమ్మపేట

అశ్వారావు పేట సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ విజయం కోరుతూ మండలంలోని ముద్దుల గూడెంలో మండల కార్యదర్శి మారంపూడి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, శాఖ కార్యదర్శి సిహెచ్ బ్రహ్మయ్య, తెల్లం దుర్గారావు, మండల కమిటీ సభ్యులు నేలటూరి అప్పారావు ప్రచారం నిర్వహించారు.

ముక్కోటి ఏర్పాట్లపై ఈఓ సమీక్షా సమావేశం



నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచల రామాలయానికి అనుబంధ ఆలయమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో వచ్చే నెల డిసెంబర్ 23న జరిగే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై భద్రాచల రామాలయ దేవస్థాన ఈవో రమాదేవి మంగళవారం ఆలయ అధికారులతో సమీక్షా సమావేశం పర్ణశాల దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అర్చకులు, ఆలయ సిబ్బందితో తెప్పోత్సవము, ముక్కోటి ఏర్పాట్ల నిర్వహణపై చర్చించారు. పర్ణశాల గోదావరి ప్రాంతంలో సీతమ్మ బ్యారేజ్ నిర్మాణ పనుల్లో భాగంగా కరకట్ట నిర్మాణ పనుల కారణంగా తెప్పోత్సవానికి గోదావరి ప్రదేశం అనుకూలంగా ఉంటుందో లేదో అని బోట్ పై వెళ్లి పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపించి వారిచ్చే ఆదేశాలను అనుసరించి తెప్పోత్సవ కార్యక్రమం పై వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఇరిగేషన్ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల వివరణ కోరుతామని తెలిపారు. అదేవిధంగా పర్ణశాల రామాలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై కూడా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ, దేవాదాయ శాఖ ఈఈ రవీంద్ర్, అర్చకులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాండురంగాపురం గ్రామంలో బైక్ చోరీ

నవతెలంగాణ-పినపాక

మండలంలోని పాండురంగాపురం గ్రామంలో ఇంటిముందు నిలిపించిన బైక్ చోరీకి గురైంది. వివరాల్లోకి వెళితే పాండురంగాపురం గ్రామానికి చెందిన ధనసరి సాకేత్‌కు చెందిన టీఎస్ 26బీ7444 నెంబర్ గల పల్సర్ బైకు సాకేత్ ఇంటి ముందు నిలిపించి తాళాలు దానికి ఉంచి మర్చిపోయాడు. ఉదయం లేచి చూసేసరికి బైక్ ఆ ప్రదేశంలో లేకపోయేసరికి చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలియజేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

కేసీఆర్ పాలన సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు



- రేగాను గెలిపించాలని
- కార్మిక వాడల్లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మణుగూరు

రాష్ట్రంలో కేసీఆర్ పాలన సింగరేణికి ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందని టీబీజీకేఎస్ మణు గూరు ఏరియా ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం కార్మిక వాడల్లో రేగా కాంతారావును గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రేగాని అత్యధిక మెజా రిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజీ, యస్‌వియస్ యన్ వర్మ, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ, మునిగెల రమేష్, అశోక్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అన్ని గనుల డిపార్ట్ మెంట్‌ల ఫిట్ సెక్రటరులు, ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో మారుమూల గ్రామాలు

- ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి



నవతెలంగాణ-అశ్వాపల్లి

రాష్ట్రంలో మారుమూల ఏజెన్సీ గ్రామాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలోనే అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తున్నాయని ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి, ఉమ్మడి గుండాల మండలం పీఏసీఎస్ చైర్మెన్ గొగ్గెల రామయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ గ్రామ పంచాయతీ అయిన దొంగతోగు గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, శ్రేణులతో కలిసి ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మెన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో దొంగతోగు గ్రామంలో సీసీ రోడ్లు, ప్రధాన చెరువుకు మరమ్మతులు, మిషన్ భగీరథ నీళ్ళు అందించడం, త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడ్డాక దొంగతోగు గ్రామానికి ప్రధాన రహదారి సమస్యను తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొంగతోగు సర్పంచ్ ఉప సర్పంచ్ బాయమ్మ పాపారావు, శంకర్ బాబు, బారాస నాయకులు షేక్ బాబా, ప్రవీణ్, ఖయ్యూం, కృష్ణ, సాంబశివరావు, సతీష్, వెంకన్న, పాల్గొన్నారు.

ప్రజలను పట్టించుకోని నాన్ లోకల్ జలగం

- వనమా మనవరాలు డాక్టర్ వనమా అలేఖ్య
- ఇందిరా కాలనీ, వడ్డుగూడెం, సీతారాంపట్నంలో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-పాల్వంచ

ఏనాడు ప్రజల బాగోగులను పట్టించుకోని నాన్ లోకల్ జలగంకు బుద్ధి చెప్పాలని 40 ఏళ్ల రాజకీయ జీవితంలో నిత్యం ప్రజల వెంటే ఉంటున్న మా తాత వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వనమా మనవరాలు డాక్టర్ వనమా అలేఖ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాత గెలుపుకై నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత పర్యటన చేస్తున్న డాక్టర్ వనమా అలేఖ్య, వనమా హర్షిణి ఐదో రోజు ప్రచారంలో భాగంగా ఒడ్డుగూడెం, ఇందిరాకాలనీ, సీతారాంపట్నం ఏరియాలలో రోడ్ షో నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, సీఎం కేసీఆర్ బలపరిచిన వనమా కారు గుర్తుకు ఓటు వేసి ఐదోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి అంటేనే వనమా... వనమా అంటేనే అభివృద్ధిని అని ఎక్కడ చూసినా మా తాత శిలాఫలకాలే కనిపిస్తాయని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించుకుంటారా అప్పుడప్పుడు మెరుపు చుక్కలా వచ్చి పోయే నాన్ లోకల్ నాయకులను గెలిపించుకుంటారా ప్రజలు నిర్ణయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ అధ్యక్షులు బత్తుల ఎస్సీ ఆర్.కె.ఆచార్యులు, కనగాల నారాయణ, నారకట్ల రాజశేఖర్, కుమ్మరికుంట్ల నాగ, శ్రీను, భాష, మాట్ల గాయత్రి, బట్టు మంజు, జవహర్, కంచర్ల రామారావు, ప్రవీణ్, సంపత్, హేమంత్ రెడ్డి, సాంబలి తదితరులు పాల్గొన్నారు.

ఎడవల్లి సతీమణి సుశీల ప్రచారం

వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఎడవల్లి కృష్ణ సతీమణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాల్వంచ మండలం నాగారంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి వనమా గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.



కారు జోరు తగ్గదు...

- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు
- విప్ రేగా కాంతారావు

నవతెలంగాణ-మణుగూరు

ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోతోనే సామాన్యులకు మేలు జరుగుతుందని కారు జోరు తగ్గదని...స్పీడ్ ఆగదని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని, తన జీవితం ప్రజాసేవకే అంకితం అని విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని బొంబాయి కాలనీ ఏరియా నుంచి మహేష్, సీతారామరాజు, వంశీ, శ్రీధర్, నాగరాజు, వినోద్, విజయ్‌లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పలు కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో విజయాన్ని అందించాలని కోరారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం అని ఆయన అన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

నవతెలంగాణ-పినపాక

కాంగ్రెస్ పార్టీతేనే ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందని, అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. మంగళవారం మండలంలో కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ, టీజేఎస్, మిత్రపక్ష పార్టీల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లను అత్యధిక మెజార్టీతో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలను అమలు పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీ వాణి, పొట్లపల్లి సర్పంచ్ కల్యాణి, పినపాక సర్పంచ్ నాగేశ్వరరావు, పాండురంగాపురం సర్పంచ్ భవతి, సీతారాంపురం సర్పంచ్ మహేష్, భూపాలపట్నం సర్పంచ్ కృష్ణారాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఓ వైపు వరి కోతలు

- మరో వైపు నారు పోస్తున్న రైతులు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

వ్యవసాయం చేయడంలో జిల్లాలో అన్నపురెడ్డిపల్లి మండల రైతులు ఎంతో ముందుంటారు. ప్రతి సంవత్సరం ఇదే పద్ధతిలో రైతులు జిల్లాకి ఆదర్శ రైతులుగా నిలుస్తున్నారు. ఈ సారి మరో అడుగు ముందుకు వేసినారు. రాజపురం గ్రామంలోని రైతులు ఓ వైపు వర్షాకాలం వరి పంట కొస్తుండటం మరో వైపు రైతులు గత మూడు రోజులు నుండి యాసంగి పంట కోసం ముమ్మరంగా సుమారు 80 ఎకరాలకు నాటి వేసేందుకు నారు పోసినారు. వర్షాకాలం వరి పంట ఎకరానికి 45 బస్తాలు పండించి ఎంతో ఆనందంతో వున్న రైతులు హుషారుగా యాసంగి పంటకు సిద్దమైనారు. చుట్టూ పక్కల గ్రామ రైతులు రాజపురం రైతులు పొలాల్లో ఓ వైపు వరి ధాన్యంతో ట్రాక్టర్లు, పొలాల్లో వరి కోత మిషన్లు, మరో వైపు విత్తనాలు జల్లుతున్న రైతులు చూసి కాలంతో పాటు రైతులు కూడా ఎంతో వేగంగా పరిగెడుతున్నారని పలువురు రైతులును అభినందిస్తున్నారు.

అధిక దిగుబడుల్లో రైతులు : రైతు సమన్వయ కమిటీ మండల కో ఆర్డినేటర్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



వర్షాకాలం పంట ఎకరానికి 45 బస్తాలు పండించి రైతులు ఎంతో ఆనందంగా వున్నారు. అకాల వర్షాలతో కొంత మంది రైతులు ముందుగా వరి కోయాలేక పోయినారు. కానీ ఈ సంవత్సరం వరి పంటకు తక్కువ వ్యాధులతో ఎక్కువ దిగుబడి సాధించి చాలా మంది రాజపురం గ్రామ రైతులు జిల్లాకి, మండలానికి ఆదర్శంగా నిలవడం చాలా సంతోషంగా ఉంది. మండలంలో వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలతో నూతన మండలం వ్యవసాయ రంగంలో విజయవంతం అవుతుంది.

పోలింగ్ విధానంలో ఎన్నికల సంస్కరణ

- ఎన్నికల చరిత్రలో ప్రథమంగా ఇంటి వద్దనే ఓటింగ్
- వృద్ధులు, వికలాంగులకు ప్రయోజనం
- మొదటి రోజు హోమ్ ఓటింగ్‌లో పోలైన 110 ఓట్లు

నవతెలంగాణ-అశ్వారావుపేట



ఎన్నికల కమిషన్ మొట్టమొదటి సారిగ వికలాంగులు, 80 ఏళ్ళు వయస్సు దాటిన వృద్ధులకు ఇంటి వద్దనే ఓటింగ్ అనే సరికొత్త సంస్కరణ చేపట్టింది. ఈ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందే నేరుగా వారి వారి ఇళ్ళకు వెళ్ళి సిబ్బందే ఓటును వేయించే పద్ధతిని ప్రవేశపెట్టింది. దీంతో ఆశ్వారావుపేట నియోజక వర్గం వ్యాప్తంగా ముందస్తు దరఖాస్తు చేసుకున్న 174 మందికి ప్రయోజనం చేకూరింది. దరఖాస్తు చేసుకున్న ఓటర్ల దగ్గరకు మంగళవారం, బుధవారం రెండు రోజులలో పోలింగ్ సిబ్బంది ఓటర్ల ఇంటి వద్దకు వెళ్ళి వారి ఓటును తీసుకుంటున్నారు. మంగళవారం మొదటి రోజున 110 మంది ఇళ్ళకు వెళ్ళి ప్రత్యేకంగ ఏర్పాటు చేసిన పోలింగ్ బాక్స్‌లో, రహస్య పద్ధతిని ఓటును వేయించారు. ఈ ఓట్లును స్వీకరించేందుకు ముందస్తు శిక్షణ పొందిన పోలింగ్ సిబ్బంది ప్రత్యేక బాక్స్‌లను వాహనాలలో తీసుకెళ్ళి 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 126 మందికి 82 మంది ఓటర్లు, 48 మంది వికలాంగులుకు గాను 28 మంది ఓటర్లు చే ఓటరు ఇంటివద్దనే ఓట్లును వేయించినట్లు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తెలిపారు.

ప్రతి ఇంటికో పథకమే నన్ను గెలిపిస్తుంది : వనమా



కొత్తగూడెం : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ఇంటికో పథకమే తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, మున్యా తండా, దుడియా తండా, పెద్దతండ, రేగళ్ల ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పర్యటించి ప్రసంగించారు. ఆయన వెంట ప్రచారంలో కోనేరు సత్యనారాయణ, ఎడవల్లి కృష్ణ, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపీపీ భూక్య సోనా, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ఉన్నారు.

పంచాయతీలలో రికార్డులను తనిఖీ చేసిన ఎంపీఓ

నవతెలంగాణ-పినపాక



పంచాయతీలలో ఆదాయ, వ్యయంతో పాటు అన్ని రకాల రికార్డులను కచ్చితంగా నమోదు చేయాలని ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం పినపాక మండల పరిధిలోని సీతంపేట, భూపాలపట్నం, బయ్యారం, మల్లారం, సింగిరెడ్డిపల్లి, జానంపేట ,దుగినేపల్లి, పాత రెడ్డిపాలెం, చెగర్శల గ్రామపంచాయతీలను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా గ్రామాల్లో తిరిగి సేకరించి డంపింగ్ షెడ్‌కు తరలించాలని సూచించారు. స్మశాన వాటికల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేసి వినియోగంలోకి తేవాలన్నారు. రోడ్డు ఇరువైపులా నాటిక మొక్కలతోపాటు, నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

నేడు విజయసంకల్ప సభకు ఈటెల

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అభ్యర్థి రవీందర్ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ నేడు మధ్యాహ్నం ఒంటిగంటకు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో విజయసంకల్ప సభ జరగనుంది. బీజేపీ ప్రచార చేరికల కమిటీ చైర్మెన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హాజరుకానున్నట్లు ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కు వజ్రాయుధం

- స్వీప్ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం

నవతెలంగాణ-పినపాక

ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల శ్రీవిద్య రాధిక హై స్కూల్, పినపాక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ ప్రోగ్రామ్‌ను పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కళాకారులు మాట్లాడుతూ ఓటు హక్కును సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ స్వీప్ ఇన్‌చార్జి, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు, నిరోషా రెడ్డి, కళాజాత సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకుడి పైన కేసు నమోదు

నవతెలంగాణ-పినపాక

ఎన్నికల్లో ప్రచారం నిర్వహించేటప్పుడు అనుమతులు తప్పకుండా తీసుకోవాలని ఈ బయ్యారం పోలీసులు తెలియజేశారు. సోమవారం సాయంత్రం పినపాక మండలం జానంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుని కాంక్షిస్తూ జరిపిన ప్రచారంలో అనుమతి లేదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహబూబాబాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధి మేదరమెట్ల శ్రీనివాసరావు పైన ఈ. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో బైండోవర్ కేసు నమోదు చేశారు. ప్రచారం నిర్వహించాలంటే సువిధ యాప్ ద్వారా అనుమతులు తప్పనిసరని సీఐ శివప్రసాద్ తెలియజేశారు.

రాష్ట్ర అభివృద్ధి సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యం

- గెలిచాక పార్టీలు మారనని అభ్యర్థులు చెప్పగలరా?
- సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపు కాంక్షిస్తూ రోడ్ షో

నవతెలంగాణ-గార్ల

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలుపుతోనే సాధ్యం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ లు అన్నారు. ఇల్లందు నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని నగరం, బాలాజీ తండ, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, సీతంపేట తదితర గ్రామాలతో పాటు గార్ల పట్టణంలో మంగళవారం భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక సిపిఎం కార్యాలయం నుండి పట్టణ పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్ లో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముగింపు బహిరంగ సభలో మాట్లాడుతూ తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఉన్న సమయంలో ఎంపీ నిధులతో ఎర్ర కాలువ నిర్మాణం చేపట్టడం ద్వారా గార్ల పెద్ద చెరువుకు సాగు నీరు అందించడంతో రైతులకు పుష్కలంగా పంటలు పండుతున్నాయని, వై.రాధాకృష్ణ మూర్తి ఎంపిక ఉన్న కాలంలో రాంపురం, బుద్దారం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం వలన రైతుల పంటలకు సాగు నీరు అందుతుందని గుర్తు చేశారు. ఎడారి గా ఉన్న నియోజకవర్గంలో రోళ్లపాడు ప్రాజెక్టు, బయ్యారం ఉక్కు కర్మాగారం,రాంపురం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టని ఈ అభ్యర్థులు ప్రజలను ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఉద్యమ పోరాట చరిత్ర కలిగి చైతన్యవంతమైన మండల ఓటర్లు సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. దుగ్గి కృష్ణకు మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ రోడ్ షో జిల్లా, మండల కమిటీ సభ్యులు ఎస్.రాజమౌళి, కె.ఉపేందర్, కె.కవిత, బి.హరి, వి.వెంకటేశ్వర్లు, జి.రాజారావు, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, ఎ.వీరాస్వామి, వి.కొండయ్య, ఉప సర్పంచ్ లు కె.మహేశ్వరావు, బి.లోకేశ్వరావు, ఎల్లయ్య, ఉపేందర్ రెడ్డి, వశ్యా,రామకృష్ణ, నవీన్, శ్రీను తదితరులు ఉన్నారు.



రాముడిని మోసం చేసిన వారికి బుద్ధి చెప్పాలి

పొదెం వీరయ్యను హనుమంతుడితో పోల్చిన తుమ్మల

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ప్రజలనే కాక సీతారామచంద్రస్వామి వారిని కూడా మోసం చేసిన కెసిఆర్, కేటీఆర్‌కి ఈ ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నేతలు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజవర్గ ప్రచారంలో భాగంగా ఉదయానే సీతారాములను దర్శించుకున్న పొంగులేటి, తుమ్మల దుమ్ముగూడెం, చర్ల ఎన్నికల ప్రచారానికి నిర్వహించి అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ సెంటర్ నందు కార్నర్ మీటింగ్ నిర్వహించారు. పది సంవత్సరాల దొరల పాలనకు ముగింపు ఎన్నికల్లో పలకపోతుందని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి 100 కోట్లు 1000 కోట్లు అని పిట్టలదొర మాటలు చెప్పే కేసిఆర్ కి భద్రాచలం ప్రజలు దిమ్మతిరిగే షాక్ ఇవ్వాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా భద్రాచలం నియోజవర్గాన్ని అభివృద్ధి చేశానని తుమ్మల గుర్తు చేశారు. ఎన్నికలలో పొంగులేటి తుమ్మల అభిమానులు ఉదయం వీరయ్య గెలుపుకి సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే మనని భద్రాచలంలో కూడా కాంగ్రెస్ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా క్షేమమే సీపీఐ(ఎం) ధ్యేయం

నవతెలంగాణ-ఇల్లందు

కార్మిక, కర్షక, రైతు సంక్షేమంతో పాటు ప్రజా క్షేమమే సీపీఐ(ఎం) ధ్యేయంగా పనిచేస్తున్నదని, కాబట్టి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కృష్ణను గెలిపించాలని సిపిఎం మండల నాయకులు ఆలేటి కిరణ్, ఎండి జేబున్నిసా పిలుపునిచ్చారు. ఇందిరానగర్ గ్రామపంచాయతీలోని సుందరయ్య నగర్ లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి కొడెం బోస్ సీనియర్ నాయకులు ఎండి అబ్బాస్, సోమ కృష్ణ పాల్గొన్నారు.



తమ్ముడు గెలుపు కోసం అక్క ప్రచారం

90 ఏళ్ల వయసులో ఓటర్లను అభ్యర్థించిన ముత్యాల లక్ష్మీనారాయణమ్మ

నవతెలంగాణ-పాల్వంచ

90 ఏళ్ల వయసులో తమ్ముడు గెలుపు కోసం అక్క ఎన్నికల ప్రచారంలో ఓట్లను అభ్యర్థించిన వైనం పాల్వంచ ఎన్నికల ప్రచారంలో ప్రజల్లో విశేషంగా ఆకట్టుకుంది. తమ్ముడు బిఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వరమా వెంకటేశ్వరరావు తోడబుట్టిన అక్క ముత్యాల లక్ష్మీనారాయణమ్మ మంగళవారం పట్టణంలోని జ్యోతి నగర్‌లో నా తమ్ముడు వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టింది. 90 ఏళ్ల వయసులో తమ్ముడిపై ఉన్న ప్రేమను ఆమెను నడిపించింది. నా తమ్ముడు ప్రజల మనిషి చివరి శ్వాస వరకు ప్రజల కోసమే తాపత్రయపడే వ్యక్తి, మీ అమూల్యమైన ఓటును వేసి తమ్ముడు వనమాను గెలిపించండని అభ్యర్థిస్తున్న తీరు పలువురిని ఆకర్షించింది.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే జైలు శిక్ష

సీఐ దోమల రమేష్

నవతెలంగాణ-దుమ్ముగూడెం

బైండోవర్ చేసిన వ్యక్తులు మరల చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, వారికి పొందుపరిచిన షరతులను మితిమీరి వ్యవహరించినా అట్టివారికి రూ.1 లక్ష రూపాయల జరిమానాతో పాటు ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించనున్నట్లు సి.ఐ దోమల రమేష్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిబంధనలలో భాగంగా గత నెల రోజుల నుండి గత ఎన్నికల సమయంలో కేసులు అయిన వారిని, బెల్టుషాపులు నిర్వాహకులను దుమ్ముగూడెం తహసిల్దార్ ఎదుట రూ.1 లక్ష రూపాయలకు బైండోవర్ చేయడం జరిగింది. అట్టి బైండోవర్ చేసిన వ్యక్తులు మరలా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, వారికి పొందుపర్చిన షరతులను మితిమీరిన జరిమానా తో పాటు జైలు శిక్ష విధించనున్నట్లు సిఐ తెలిపారు.

రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం

- ఈ ధర్మయుద్ధంలో కాంగ్రెస్‌దే విజయం
- సమన్వయంతో పనిచేయండి.. విజయం మనదే
- పినపాక నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో తుమ్మల, పొంగులేటి



నవతెలంగాణ -బూర్గంపాడు

రాష్ట్రంలో రాబోయేది ఇందరమ్మ రాజ్యమని, ఈ ధర్మ యుద్ధంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళ వారం జరిగిన పినపాక నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మానికి, అధ ర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మమే విజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్, మిత్ర పక్షాల కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని వారు అన్నారు. ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యా రెంటీ పథకాలను పూర్తి స్థాయిలో వివరించాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతానని ఆయన అన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసి తన విజయానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బి అయోధ్య చారి, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు పాకాల పాటి వెంకటేశ్వరరావు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ, డాక్టర్ చందా సంతోష్ కుమార్, పోలిబోయిన శ్రీవాణి, టిడిపి నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి మహిళ మృతి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ద్విచక్ర వాహనంపై కుటుంబ సమేతంగా వెళ్తున్న క్రమంలో జారి పడటంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తునికిబండల గ్రామానికి చెందిన మోకాళ్ల అనుష (30) అనే మహిళ తన భర్త చంద్రయ్య, పిల్లలతో కలిసి పుట్టింటికి మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై బయలుదేరింది. మార్గమధ్యలో అనంతోగు, కాచనపల్లి గ్రామాల మధ్య అడవిలో బైక్ పై వెనుక కూర్చున్న అనుష, ఆమె కూతురు జారి రోడ్డు మీద పడటంతో అనుషకు తీవ్రంగా, కూతురికి స్వల్పంగా గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయగా 108 వాహనంలో క్షతగాత్రురాలిని కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు అనుషను పరిరక్షించి మృతి చెందినట్లు చెప్పడంతో భర్త, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

పోలీస్ తనిఖీల్లో నగదు పట్టివేత

ఆళ్ళపల్లి : అనంతోగు, కాచనపల్లి గ్రామాల చెక్ పోస్ట్ వద్ద 2 లక్షలు నగదును ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆళ్లపల్లి గుండాల ఎఫ్.ఎస్.టి టీం ఇన్చార్జి గణేష్ నాయక్ పట్టుకున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టుకున్న నగదును జిల్లా కలెక్టర్ ఆఫీస్ గ్రీన్ కోర్టులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ నగదుకు సంబంధించిన సరైన పత్రాలు ఉంటే 24 గంటల లోపు కలెక్టర్ ఆఫీస్ లో సమర్పించాలని బాధితులకు చెప్పామన్నారు.

ఆరు గ్యారెంటీలతో సకల జన సంక్షేమం

- దొరలను గద్దె దింపాల్సిందే
- నిస్వార్థ పరుడు కూనంనేని గెలిపించండి
- పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో సిపిఐ, కాంగ్రెస్ భారీ రోడ్డు షో
- హాజరైన పొంగులేటి, తుమ్మల, కూనంనేని



నవతెలంగాణ-పాల్వంచ/ కొత్తగూడెం

ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని సకల జనులకు సంక్షేమ ఫలాలు అందనున్నాయని, కాంగ్రెస్, దొరలను గద్దె దింపాల్సిందేనని, కాంగ్రెస్, సీపీఐ నాయకులు తెలిపారు. కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూనంనేని సాంబశివరావు మంగళవారం పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో భారీ రోడ్డు షో నిర్వహించారు. రోడ్డు షోకు భారీగా జనం తరలి వచ్చారు. ప్రధాన వీధులు జన సంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కూనంనేని సాంబశివరావులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రధానమైన ఆరు హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలో ప్రతి నెల రూ. 2,500 జమ చేస్తామని, ప్రతి మహిళకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతు భరోసా పేరుతో రూ. 15వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు కౌలు రైతులకు రూ. 12వేలు అందిస్తామన్నారు. ధాన్యం గిట్టుబాటు ధరకు రూ.500 అదనంగా కలిపి ఇస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్, సిపిఐ మిత్ర పక్షాలుగా పోటీ చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఇక్కడ కూనంనేని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ గెలవాలంటే కొత్తగూడెం నియోజక వర్గంలో కంకి కొడవలి గుర్తుకు ఓటేయాలని పొంగులేటి సూచించారు. రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం మొత్తం 1/2 సస్య శ్యామలం కానుందని సీతారామ పూర్తి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. 118 నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ ఓట్లు వేస్తుందని ఇక్కడ కూడా కంకి కొడవలి గుర్తుకు ఓటు వేస్తే చేతి గుర్తుకు వేసినట్లేనని వారు తెలిపారు. సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నిస్వార్థ పరుడని నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి తెలిపారు. అధికార పక్షానికి ఓటేస్తే అది దొరల గడికి చేరుతుందని కంకి కొడవలికి ఓటేస్తే అవి హస్తం గుర్తుకు పడినట్లేనని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టిజెఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)

రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోలేకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడ కొడుతుందని అన్నారు. ఆదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారుల కోసం దేశ ప్రజలు ప్రయోజనాలు పణంగా పెడుతుందని అన్నారు. కాబట్టి వైరా ప్రజలు సమగ్ర అభివృద్ధి కోసం సుత్తి కొడవల నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భూక్య వీరభద్రాన్ని అసెంబ్లీ పంపించారని కోరారు.

నియోజకవర్గ పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి భూక్య వీరభద్రం : నున్నా

నియోజకవర్గ పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి భూక్య వీరభద్రమని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. నియోజక వర్గ సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్నటువంటి వ్యక్తి భూక్య వీరభద్ర అని అన్నారు. పోడు భూముల పట్టాల కోసం ఆరు నెలలు పీడి యాక్టు జైల్లో ఉన్న వ్యక్తి భూక్య వీరభద్రం అని అన్నారు. పోడు భూముల పట్టా కోసం నియోజకవర్గ స్థాయిలో పాదయాత్ర నిర్వహించారని అన్నారు. గత 10 సంవత్సరాలుగా కొణిజర్ల మండల కేంద్రంలో నివాసమంటూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై సమరశీల పోరాటాలతో కషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. అలాంటి వ్యక్తినే గెలిపించాలని కోరారు.

రైతుల సమస్యల పట్ల ప్రజల పక్షాన కొట్లాడేది సీపీఐ(ఎం) మాత్రమే...: - వైరా నియోజకవర్గ కన్వీనర్ బొంతు రాంబాబు..

రైతుల సమస్యల పట్ల ప్రజల పక్షాన కొట్లాడేది సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. మండలంలో పత్తి పంట ఎక్కువగా పండుతుందని అట్టి పంట కొనుగోలుకు కనీసం పూర్తిస్థాయి మార్కెట్ లేదని అన్నారు. ఉన్నటువంటి మార్కెట్ కూడా సిపిఎం పార్టీ పోరాట ఫలితమే అని అన్నారు. మండలంలోని పూర్తిస్థాయి మార్కెట్ రావాలంటే అసెంబ్లీలో మాట్లాడే సరైనటువంటి వ్యక్తి భూక్య వీరభద్రమే అని అన్నారు. గత కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు, ఎంపీల పోరాట ఫలితంగా ఖమ్మం జిల్లాకు వైరా నియోజకవర్గానికి సాగునీరు అందుతుందని అన్నారు. అదే రీతిలో డబ్బు మధ్యానికి లొంగకుండా సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భూక్య వీరభద్రాన్ని గెలిపిస్తే వైరా నియోజకవర్గ రైతు సమస్యలు పూర్తిస్థాయిలో తీరుతాయని అన్నారు.

వైరా నియోజకవర్గ సమస్యలు తీరాలంటే...

సమస్యలు తీరాలంటే, వైరా నియోజకవర్గ పట్ల పూర్తి అవగాహన ఉన్నది సిపిఎం పార్టీకి మాత్రమే నని వైరా నియోజకవర్గ పార్టీ అభ్యర్థి భూక్య వీరభద్రం అన్నారు. నేను గత పది సంవత్సరాలుగా వైరా నియోజకవర్గంలో ఉంటూ నియోజకవర్గంలో పట్ల సంపూర్ణ అవగాహనతో అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నానని అన్నారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములపై దౌర్జన్యానికి వ్యతిరేకంగా 10 రోజులు పాటు మండే ఎండలో 250 కిలోమీటర్లు పోడు భూముల పరిరక్షణ పాదయాత్ర నియోజకవర్గం. వైరా నియోజకవర్గంలో నకిలీ మిర్చి విత్తనం బాధ్యత రైతులకు అండగా నిలబడి ఉద్యమం నిర్మించాలని అన్నారు. నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించగలరని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బానోత్ ఇస్రా, గడిదేసి కనకరత్నం, పద్దం సుగుణ రెడ్డిబోయిన గోవిందు, పెరుమల వెంకటేశ్వర్లు, గార్లపాటి వెంకటి బానోత్ మదు, వల్లమల్ల చందర్ రావు, పాయం శేషమ్మ, కడియాల సత్యనారాయణ, గార్లపాటి పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్

పాల్వంచ : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా, సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, లోకేష్ కుమార్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రియాంక అల సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.



గిరిజన చట్టాలపై అవగాహన అవసరం

జడ్జి జావీద్ పాషా

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

విద్యార్థి దశ నుంచే వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఈ అవగాహన తప్పు ఒప్పుల విచక్షణ కలిగిస్తుందని ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ జావీద్ పాషా అన్నారు. మంగళవారం న్యాయమూర్తి కారేపల్లి మండలం మేకల తండా లోని ఆదివాసీ గురుకుల పాఠశాల లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కు ఉచిత న్యాయ సేవల గురించి, భారత రాజ్యాంగ విషయాలని గురించి వివరించారు. న్యాయ సేవల చట్ట ప్రకారం ఆదివాసీలు, షెడ్యూల్ తరగతుల వారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులు అన్నారు.

1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు కూనంనేనికి మద్దతు

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

కొత్తగూడెం టౌన్ మార్వాడి సత్రం నందు తొలి దశ మలిదశ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వి.శాంతి రామ్ అధ్యక్షుడిగా జరిగింది. వారు మాట్లాడుతూ 1969 ఉద్యమకారులు మలిదశ ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో వారి ప్రభుత్వం వస్తే ఒక కుటుంబానికి ఒకరి చొప్పున నెలకు 25 వేల రూపాయలు గౌరవ పింఛన్ 250 గజాలు ఇంటి స్థలం ఇంటికో ఉద్యోగం ఇస్తారని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది అందువల్ల ఉద్యమకారులు అందరూ కాంగ్రెస్ కి మద్దతు తెలియజేస్తుందని అదేవిధంగా కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థికి కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కోణంనేని సాంబశివరావు కి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారన్నారు ఈ కార్యక్రమంలో దాచేపల్లి వెంకటేశ్వర్లు, గౌతం చందు పారుక్, ఎండి సత్తార్, ఎండి వజీర్ ఫారుక్, కందుల వెంకటేశ్వరరావు, చింతలచెరువు గిర్షం, సామెర్ల సారయ్య, వెంగళ కనకయ్య, వందనపు సూర్య ప్రకాష్ రావు పాల్గొన్నారు.

హరిప్రియ గెలుపు మరింత అభివృద్ధికి మలుపు

ఇంటింటి ప్రచారంలో మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్

నవతెలంగాణ-ఇల్లందు

ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ నాయక్‌ని మరింత అభివృద్ధికి మలుపౌతుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మంగళవారం 23వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష, గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ రాజేందర్, ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్, వార్డు ఇంఛార్జి మేకల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మం గెలించింది న్యాయం నిలిచింది

నవతెలంగాణ-బోనకల్

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా నిర్బంధించి ప్రస్తుతం మధ్యంతర బెయిల్ పై ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ధర్మం గెలిచిందని, న్యాయం నిలిచిందని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండల పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకొని కేక్ కట్ చేసి మిఠాయిలను ఒకరికొకరు తినిపించుకొని తమ ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ తమ నాయకుడు కడిగిన ముత్యం లాగా బయటికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, మరీదు బరకయ్య, పాపినేని వెంకటయ్య, సాదినేని కొండలు, మండపూడి గోర్కె, ఎసుపోగు నాగేశ్వరరావు, బంధం రంగయ్య, పారా వెంకటేశ్వర్లు, మంద నరేందర్, రావూరి మంగయ్య, యనమద్ది ఆదయ్య, బానోత్ శివలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



దళిత, గిరిజన బిడ్డలు చదువుకుంటే

ఎంతమందినైనా చదివిస్తా...

- బీఆర్‌ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



కుటుంబంలో ఒక్కరు చదువుకున్నా...ఆ కుటుంబమే మంచిగా ఉంటుందని, దళిత, గిరిజన బిడ్డలు చదువుకుంటే ఎంత మందికైనా చదువు చెప్పిస్తానని బీఆర్‌ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలో సాయి గణేష్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ దళిత సోదరుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతి దళిత వాడను, వీధులను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటా నన్నారు. డబ్బులు లేవనే సాకుతో పిల్లల చదువులు మధ్యలో ఆపేయవద్దని వారికి అవసరమైన ఖర్చులు తాను భరిస్తానని హామీ ఇచ్చారు. ఎంత మందికి సహాయం చేస్తే తనకు అంత ఆనందమని పేర్కొన్నారు. నియోజక వర్గంలో దళిత బిడ్డలందరికీ దళితబంధు ఇప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. నా జనం-నాతోనే ఉంటారు, తనను మోసం చేయరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో తన వద్ద ఎంత ఉంటే అంత ప్రజలకు సాయం చేస్తానని వివరించారు.పాలేరు నియోజకవర్గంలోని దళిత సోదరులు పాల్గొన్నారు. అనంతరం మంగళవారం రాత్రి తిరుమలాయపాలెం సుబ్లేడ్‌లో ప్రచారం నిర్వహించారు.



ఫిరాయింపుదారులు, ఊసరవెల్లిలను

తరిమికొట్టండి

- ఎర్ర జెండాను అసెంబ్లీకి పంపించండి
- భాస్కర్‌తోనే మధిర సమగ్రాభివృద్ధి

సీఐటీయు జాతీయ నాయకులు సాయిబాబు

నవతెలంగాణ-చింతకాని

ఫిరాయింపుదారులు, ఊసరవెల్లి రాజకీయ నాయకులను మధిర నుంచి తరిమికొట్టి పేదల హక్కుల కోసం పోరాటం చేసే ఎర్రజెండాను అసెంబ్లీకి పంపించాలని సిఐటియు జాతీయ నాయకులు సాయిబాబు అన్నారు మంగళవారం మండలంలోని సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ చింతకాని మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒక తాను గుడ్డలేనని, 70 ఏళ్ళ పాలించిన కాంగ్రెస్ 10 ఏళ్ల పాలించిన బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యం అన్నారు మధిర నియోజకవర్గంలో బోడెపూడి కట్టా వెంకటనరసయ్య చేసిన అభివృద్ధి తప్ప భట్టి చేసిందేమీ లేదన్నారు. నిత్యం పేద ప్రజల తరపున పోరాటం చేసేది ఎర్రజెండా అని, పేదల వెంట ఉంటూ ఇంటి స్థలాల కోసం కార్మిక కర్షకుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థి భాస్కర్ మాట్లాడుతూ మధిరలో పోటీ చేసిన బూర్జువా పార్టీల అభ్యర్థులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. చట్టసభల్లో పేదల గురించి మాట్లాడే వారే కరువయ్యారన్నారు, పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. 40 ఏండ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను పోరాడుతు న్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, బల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపించి...అభివృద్ధికి బాటలు వేయండి

- మూడోసారి అధికారం బీఆర్‌ఎస్‌దే
- కారు స్పీడ్‌కి కుదేలు అవుతున్న హస్తం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు వనమా, ఎడవల్లి ఆధ్వర్యంలో
- 300కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, కేసీఆర్ 3వ సారి సీఎం అవుతారని, నన్ను గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండని కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అభ్యర్థించారు. ఎన్నికలకు ప్రచారంలో భాగంగా ఎడవల్లి నవీన్, భూక్యా చెందు నాయక్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పాల్వంచ పట్టణం ప్రశాంతి కాలనీలో తుమ్మల శివారెడ్డి సమక్షంలో వనమా, ఎడవల్లి అధ్వర్యంలో 300 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వనమా, ఎడవల్లి మాట్లాడుతూ కేసీఆర్ మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. అందరూ కూడా నన్ను ఆశీర్వదించండి ఇప్పటికే మి అన్నీ సమస్యలకు పరిష్కారం చేశాను ఇంకా ఏమైనా ఉంటే అన్నీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తానన్నారు. మి అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి నన్ను గెలిపించాలన్నారు. కొత్తగూడెం నియోజవర్గ అభివృద్ధి బాటలు వేయండి, రాష్ట్ర, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమని, ఎప్పుడో ఎన్నికల ముందు వచ్చే నాయకుడు కావాలా, నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు స్థానికుడు కావాలా అందరూ కూడా ఆలోచన చేయాలన్నారు. అనంతరం శివారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెల్లి కనికేశ్, ఎడవల్లి నవీన్ బాబు, భూక్యా చెందు నాయక్, దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



డబ్బు, మద్యాన్ని వ్యతిరేకించండి

- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి
- సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి

నవతెలంగాణ-తల్లాడ

డబ్బు మద్యాన్ని వ్యతిరేకించండి...ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అని సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండలంలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎన్నికల్లో డబ్బుకి ఈ మధ్యనికి లోబడి ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇది ప్రజలు గమనించి తమ అమూల్యమైన ఓటును సీపీఐ(ఎం) సభ్యులకు వేసి గెలిపించాలని కోరారు. కార్పొరేట్ సంస్థలు మన ఓట్లు కొనుగోలు చేయడానికి డబ్బు సంచలతో మద్యం సీసాలతో పర్యటన చేస్తున్నారన్నారని తెలిపారు. మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో మండల ఇంచార్జ్ మాదనేని రమేష్ మాట్లాడుతూ.. సుత్తి కొడవలి నక్షత్రానికి ఓటు వేసి మాచర్ల భారతిని గెలిపించాలన్నారు.



ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినల రామ్ నాగేశ్వరరావు, సీనియర్ నాయకుల శీలం సత్యనారాయణరెడ్డి, మండల కమిటీ సభ్యులు సేలం పకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తనపల్లి నరేష్, కళ్యాణం కృష్ణయ్య, లోకేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి

- ప్రజాసేవే తప్ప వ్యాపారాల్లేవ్
- బీఆర్‌ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర

నవతెలంగాణ-సత్తుపల్లి



ఎవరికి అధికారిమిస్తే వెలుగులు నింపుతారో, ఎవరొస్తే రాష్ట్రం అంధకార మవుతుందో విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేయాలని బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. మంగళవారం సత్తుపల్లి మండలంలోని తాళ్లమడ, బేతుపల్లి, గంగారం, రామగోవిందా పురం, పాకల గూడెం, కిష్టాపురం, తుంబూరు, సదాశివుని పాలెం గ్రామాల్లో సండ్ర ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచార సభల్లో సండ్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇవి పంచాయతీ ఎన్నికలు కావని, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని సండ్ర అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్నారు. తెలంగాణ రాకముందు, వచ్చాక జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలన్నారు. 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఎలా ఉందో 10యేండ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి ఏ మేరకు జరిగిందో ప్రజలు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలెరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి ఆకాంక్షలకు అనుగుణంగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. దశాబ్దాల కాలం పాటు రూ. 200 మించని ఆసరా పింఛన్లు కేసీఆర్ వచ్చాక రూ. 2వేలు చేశారన్నారు. ఎమ్మెల్యే అంటే ఎక్కడ నుంచో దిగిరాడన్నారు. ఎమ్మెల్యే అనే అహంభావం లేకుండా ఒక సామాన్య కార్యకర్తలా, మీ సేవకుడిగా ఈ 15యేండ్లుగా మీకు సేవలందిస్తున్నానన్నారు. ప్రజాసేవ తప్ప నాకంటూ ఏ వ్యాపారాలు, వ్యాపకాలు లేవన్నారు. నన్ను కలవడానికి మధ్యవర్తులు ఉండరని, నాతో పనున్న వారెవరైనా నేరుగా నన్ను కలుసుకొనే సౌలభ్యం గతంలో ఏ ఎమ్మెల్యే హయాంలోను లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఇదే క్రమంలో గత మూడుసార్లు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన మీరంతా బీఆర్ఎస్ తరపున పోటీలో ఉన్న నన్ను అత్యధిక మెజారిటీతో నాలుగోసారి గెలిపించాలన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన సత్తుపల్లిని జిల్లాగా చేయడమే మా ముందున్న కర్తవ్యమని సండ్ర అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దొడ్డా హైమవతి శంకరరావు, ఆయా గ్రామాల సర్పంచులు మందడపు నాగమణి, మదంపాటి శ్రీనివాసరెడ్డి, బేతి శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి, దారావత్ పుల్లమ్మ, తుంబూరు సరస్వతి, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి యాగంటి శ్రీనివాసరావు, దొడ్డా శంకరరావు, మాదిరాజు వాసుదేవరావు, తోట రాజేశ్, వేణు, బాలాజీరెడ్డి పాల్గొన్నారు.